నేటి దినపత్రిక

# సూర్య

# గుంటూరు పల్నాడు

ఆదివారం 26 నవంబర్ 2023 పేజీలు 8


## గుంటూరులో 330 బస్తాల పిడిఎస్

# బియ్యం స్వాధీనం

### 80 గ్యాస్ సిలిండర్లు పట్టివేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరం ఏటి అగ్రహారం 19/1 లైన్ లోని చౌక ధరల దుకాణంలో శనివారం. విజిలెన్స్ అధికారులు దాడి చేసి నెంబర్: 0781038 నందు 230 బస్తాల పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు ఈ షాపులో బియ్యం అక్రమంగా నిల్వచేసినట్లు విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీంతో రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో శనివారం విజిలెన్స్ అధికారులు గుంటూరు నగరం లోని పైన పేర్కొన్న ఎఫ్ పి.షాపును తనిఖీ చేయగా రికార్డ్ ప్రకారం ఉండవలసిన 100 బస్తాల (50 క్వింటాళ్ళు) పిడిఎస్ బియ్యం కంటే "230" బస్తాల బియ్యం ఎక్కువగా వున్నట్లు గుర్తించారు. విచారణ చేయక మిగతా 3వ పేజీలో





- పోలీసులు వైకాపా ప్రైవేటు సైన్యంగా పనిచేస్తున్నారు
- పోలీసులపై చట్టపరంగా సివిల్, క్రిమినల్ కేసులు
- అమూల్ కోసమే సంగం డెయిరీని దెబ్బతీస్తున్నారు
- ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు
- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ధూళిపాళ్ల

## సజ్జల డైరెక్షన్‌లోనే సంగం డెయిరీ ప్రతిష్టను

# దెబ్బతీసే కుట్ర

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రైతుల చేత, రైతుల కోసం, రైతుల భాగస్వామ్యంతో నడిచే సంస్థ సంగం డైరీ. అలాంటి సంగం డైరీ పాడి రైతుల ఆత్మ గౌరవానికి ప్రతీక. అలాంటి డెయిరీ ప్రతిష్టను ముఖ్యమంత్రి జగన్ దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. శనివారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఆయన మాటల్లోనే విందాం. ముఖ్యమంత్రి అయిననాటి నుండి ఈ రోజు వరకు రాక్షస ప్రభుత్వంతో యుద్ధం చేస్తున్నాం. సూట్ కేసుల కంపెనీల్లా, అవినీతిలో పుట్టిన సాక్షిలా సంగం డైరీ ఉంటుందని జగన్ భావిస్తున్నాడు. సంగం డైరీ పుట్టుక పాడి రైతుల ఆత్మగౌరవం నుండి వచ్చిందన్న విషయం గుర్తించాలి. నాలుగున్నర సంవత్సరాల మిగతా 3వ పేజీలో



## గుండెల్లో పెట్టి చూసుకున్న

# గురజాల వదిలేది లేదు

- గురజాల ప్రజల రుణం తీర్చుకుంటున్నాం
- సామాజిక రాజకీయ అభివృద్ధికి పెద్ద పీట వేశాం
- సంక్షేమమే ఏజెండాగా పనిచేస్తున్నాం
- గురజాల నుంచే పోటీ చేస్తా 38 వేల మెజారిటీ సాధిస్తా
- ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడి

**పిడుగురాళ్ల టౌన్,మేజర్ న్యూస్:**

నన్ను గుండెల్లో పెట్టి చూసుకున్న గురజాల నియోజకవర్గాన్ని వదిలే ప్రసక్తే లేదని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి , సామాజిక సమతుల్యంలో రాజకీయ ప్రాధాన్యతను కల్పించిన విధానాన్ని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఎన్నికలు వచ్చాయంటే అనేక మిగతా 3వ పేజీలో




## మన రాజ్యాంగం మహోన్నతం

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

### విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా నేషనల్ లా డే వేడుకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలలో మన దేశ రాజ్యాంగం మహోన్నతమైనదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ మిగతా 3వ పేజీలో




# ఎంఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన





రెంటచింతల,మేజర్న్యూస్: మండల కేంద్రమైన రెంట చింతల లోని స్థానిక బాలవికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటు చేసిన ఎంఎల్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండలంలోని పలు ఉన్నత పాఠశాల సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు, వారు తయారు చేయబడిన వివిధ రకాల విజ్ఞానానికి సంబంధించిన చిత్రపటాలను ఎమ్మెల్యే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించబడ్డాయి, ప్రదర్శనలో ఉన్న వాటికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతి ఇవ్వటం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెంటచింతల ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోదించాలని దేశానికి గర్వకారణం గా ఉండాలని కోరారు.

**వ్యవసాయరంగంలో ఆధునిక పోకడలు:** వ్యవసాయ క్షేత్రాల్లో వాడే యంత్రాలు, వ్యవసాయ పద్ధతులలో ఎరువుల తయారీ మొదలైనవి. వ్యవసాయ కార్యక్రమాలు టీవీ, రేడియోల ద్వారా ప్రసారం చేయడం, ఆహారకొరత తీర్చడం కోసం నీలివిప్లవం, క్షీరవిప్లవం, హరితవిప్లవం, పశుగణాభివృద్ధి మొదలైనవి శాస్త్రాభివృద్ధి ఫలితాలే. ఆరోగ్యరంగంలో నూతన విధానాలు: వ్యాధికా రక జన్యువును గుర్తించడం, రేడియాలజీ, రేడియోథెరపీ, క్రిస్టలోగ్రఫీ మొదలైన రంగాలలోఎక్స్‌రేలు, కృత్రిమ ఇన్సునిల్, కృత్రిమ రక్తం మొదలైన వాటిని తయారు చేయడం.

**పారిశ్రామికరంగంలో అభివృద్ధి:** అనేక యంత్రాలు, ముడిసరుకులు, వాటి సరఫరా, ఉత్పత్తి పారిశ్రామిక కాలుష్య నివారణ మొదలైన వాటిలో విజ్ఞానశాస్త్రం ముఖ్య పాత్ర వహిస్తుంది.

**విద్యారంగంలో అభివృద్ధి:** బోధనా పద్ధతుల్లో వివిధ బోధనాపకరణాలు ఉపయోగించడం, విద్యాప్రణాళికలో మార్పులు, అనియత విద్యాబోధనలో విజ్ఞానశాస్త్ర పరిచయం, పరిజ్ఞానం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఫౌండేషన్ జనరల్ మేనేజర్ కె కళ్యాణ్, కోఆర్డినేటర్ కే నందగోపాల్,ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు భారత రాజ్యాంగంపై క్విజ్ నిర్వహించారు. శనివారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ తరపున గెలుపొందిన విద్యార్థులకు, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిబిఆర్సి కో-ఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో ముందుగా విద్యార్థినిలందరూ భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రియాం బుల్ ని ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిధులు గా సచివాల య ఇన్చార్జి సెక్రెటరీ పి నాగమల్లేశ్వరి, మహిళా పోలీస్ జి జయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. ఉపా ధ్యాయురాలు ఏం విజయ్ కుమారి మాట్లాడుతూ.. ఆడపిల్లలు పోటీ తత్వం కలిగి ఉండాలని,సరదాలకు... షికారులకు కాకుండా చదువుతో పోటీపడాలన్నారు. జీవితాన్ని తనదైన శైలిలో తీర్చిదిద్దుకుంటూ సరైన దారిలో తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూ బయట ప్రపంచంలో జరుగుతున్న విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ముందుగా ప్రియాంబుల్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, బాలికలు పాల్గొన్నారు.

## పార్టీ నాయకున్ని పరామర్శించిన యువ నేత డాక్టర్ కోడెల శివరాం



సత్తెనపల్లి, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు, కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు, పార్టీ పట్టణ నాయకులు గుర్రం శ్రీనివాసరావు ను సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరాం పరామర్శించారు. సత్తెనపల్లి పట్టణం రెండో వార్డుకు చెందిన పార్టీ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు అన్న గుర్రం శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో శాస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్నారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం శుక్రవారం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించి అతని వైద్యానికి సంబంధించిన రిపోర్టర్లను పరిశీలించి పలు సలహాలు సూచనలు అందజేశారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరెడ్డి కుమారుని వివాహానికి హాజరైన జాన్ సైదా



చిలకలూరిపేట, మేజర్న్యూస్:నెల్లూరులోని మాగుంట లేఅవుట్ లో జరిగిన వైసిపి నాయకులు చల్లా యగ్నేశ్వర రెడ్డి కుమారుడు వివాహానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. వ ఈ కార్యక్రమంలో వీరితో పాటు 15 వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, ,పోతవరం సర్పంచ్ భాష, విజయ భాస్కర్ రెడ్డి , మక్తుమ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో పత్తి కొనుగోలు కేంద్రం జాడేది...!?



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: పత్తి రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా సత్తెనపల్లి మార్కెట్ యార్డులో ఈ నెల21వ తేదీన రాష్ట్ర మంత్రివర్యులు అంబటి రాంబాబు ఈ సీసీఐ కేంద్రాన్ని లాంచనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతు భరోసా కేంద్రం లోనూ, ఈ క్రాఫ్ బుకింగ్ లోను పేరు నమోదు చేసుకున్న రైతులే నేరుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంలో తమ పంటను విక్రయించు కోవచ్చని, అర్హులైన రైతులు మాత్రమే పత్తిని విక్రయిం చుకోవాలి దళారులను ఆశ్రయించవద్దు సాక్షాత్తు మంత్రి రాంబాబు తెలిపారు. సమాచారం అందుకున్న రైతన్నలు ప్రభుత్వ అందిస్తున్న గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ కు పంటను వివిధ వాహనాల్లో తీసుకువచ్చారు. ఇప్పటికీ సిసిఐ సెలెక్ట్ కాలేదని ఇంకా రెండు రోజులు పడుతుందని అధికారులు తెలిపినట్లు రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పత్తి రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రజాప్రతినిధులు, అధికారులు సీసీఐ కేంద్రానికి త్వరగా పూర్తి స్థాయి అనుమతి లభించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఈ విషయంపై మార్కెట్ యార్డ్ చైర్మన్ పెండెం బాబురావును వివరణ కోరగా సోమవారం నాటికి పూర్తి అనుమతులు రావచ్చునని చెప్పారు.

## ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసిన వైసీపీ సర్కారు..!!




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: వైసీపీ సర్కారు ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసింద ని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సి విభాగం నేతలు ఆరోపించారు. శనివారం సత్తెనపల్లి ఎన్టీఆర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొక్కా సంగీత రావు మాట్లాడుతూ.. ఇచ్చింది గోరంత... దోచింది కొండంత.. అదేవిధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి రెండు రకాలుగా పథకాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం మాట్లాడుతూ...గత 5 సంవత్సరాలలో లక్షా 16వేల111కోట్లు దారి మళ్ళింపు జరిగిందని, అవే నిధులు ఎస్సి ఎస్టీ లపై ఖర్చు పెట్టి ఉంటే గత 5 ఏళ్లలో 5 లక్షల మంది యువకులకు ఇన్నోవా కార్లు ఇవ్వచ్చునన్నారు. పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు బండారు నాగరాజు మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైకాపా పాలనలో ఎస్సి ఎస్టీ లు ఎన్నో ప్రభుత్వ పథకాలు కోల్పోయారని, భారత రాజ్యాంగం కల్పించిన సబ్ ప్లాన్ నిధుల్ని సక్రమంగా ఖర్చు పెడితే సమస్యలకు శాశ్వత పరిస్కారం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు బలిజేపల్లి సురేష్, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బొజ్జ కాంతారావు, సత్తెనపల్లి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిలుకా జిప్సన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చిలకా చంటి, టిడిపి ఎస్సీ నాయకులు బక్క సురేష్, వెలిశాల రామాంజనేయులు పాల్గొన్నారు.

## జండర్ ఆధారిత హింసకు వ్యతిరేఖంగా జాతీయ కార్యక్రమం



మాచవరం, మేజర్న్యూస్: వైఎస్సార్ క్రాంతి పథం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆంధ్రప్రదేశ్ మాచవరం మండల సమాఖ్య కార్యాలయం సిబ్బంది ఈ రోజు మాచవరం మండల కేంద్రంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచవరం ఎంపీపీ దారం అమ్ములమ్మ లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ శివయాదవ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్,సర్పంచ్ రాగిడి నరేష్,ఎంపీటీసీ గురవయ్య,కో ఆప్షన్ మహమ్మద్ జాని,ఏపీఎం రామారావు,ఎల్ సి వెంకటసురేష్,సీసీ కొమ్ము రవికుమార్,ఎంఎస్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి, విఓఏలు వెలిశల సునీత,రాధ, ఎసమ్మ,కోటేశ్వరి, శాంతి,మరియు ఇతర సిబ్బంది అయా గ్రూపు సభ్యులు పెద్దయెత్తున పాల్గొన్నారు. లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మహిళ లోకానికి పెద్ద పీట వేసిందని గతంలో ఎ ప్రభుత్వం చెయ్యని విధంగా జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని మహిళా సాధికారతకు పోరాడుతున్న ఏకైక ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని కొనియాడారు. శివ యాదవ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వానికి అండగా నిలబడి మరొకసారి జగన్ అన్న ను సీఎం చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి బాల్య వివాహాలను మరియు మహిళలపై అరాచకాలు నిర్మూలించాలని ఆడపిల్లలకు మగపిల్లలు సమాన హక్కులు కల్పించాలని ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొని నిర్వహించారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో కోప్పర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు హాజరై భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ' భారత రాజ్యాంగం విద్యార్థులకు కల్పించిన హక్కులు మరియు విధులు అనే అంశంపై క్విజ్ పోటీ నిర్వహించారు..అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.మొదటి బహుమతి 10 వ తరగతి విద్యార్థిని షేక్ మౌలాభి 1116/- , ద్వితీయ బహుమతి 8వ తరగతి విద్యార్థిని షేక్ రెహానా 716/-, తృతీయ బహుమతి 10వ తరగతి విద్యార్థిని మూకిరి శ్రీవల్లి 516/- బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎల్. సాంబయ్య, ఉపాధ్యాయులు ఎమ్.ఫణి కుమారి, షేక్ మీరా, పి.పున్నారావు తో పాటు సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పోనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు నాగరాజు, మాజీ సర్పంచ్ వడ్లన చంద్రం, తదితరులు పాల్గొన్నారు.సంగీతం మాస్టర్ షేక్ చిన మస్తాన్ పాటలుపాడి అలరించారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం



మాచర్ల టౌన్, మేజర్న్యూస్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘణంగా జాతీయ వ్యాయామ విద్య ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వ్యాయామ ఉపాధ్యాయుడు ముడావత్ అంజి నాయక్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, డైరెక్టర్ డాక్టర్ సదాశివరాజు, హరిషచచంద్ర మాట్లాడుతూ జాతీయ వ్యాయామ దినోత్సవం హ్యారీ క్రోబక్ హ్యారీ బక్ కు గుర్తుగా వ్యాయామ దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సజ్జల డైరెక్షన్‌లోనే సంగండైరీ ప్రతిష్టను దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో సంగం డెయిరీ వ్యాపారాన్ని దెబ్బతీయాలని ఎక్కడో గుజరాత్ రాష్ట్రం నుండి అమూల్ ను తీసుకువచ్చి ఈ ప్రభుత్వం రూ.3వేల కోట్ల ప్రజల నెత్తిన అప్పుచేసి మరీ అమూల్ కోసం ఖర్చు పెడుతుంది. అయినా సంగం డెయిరీ తట్టుకుని నిలబడింది. అది సహించలేని ప్రభుత్వం సంగం డైరీపై , పాలక వర్గంపై తప్పుడు కేసులు పెట్టింది. సంబంధంలేని ఎసిబిని ఉపయోగించి నెలరోజులు డెయిరీలో సోదాలు చేశారు. అక్రమంగా అరెస్ట్ లు చేసిన సంగం డెయిరీ ఎక్కడ వెనక్కి తగ్గలేదన్న విషయం ధూళిపాళ్ల గుర్తు చేశారు . ముఖ్యమంత్రి కార్యాలయం వేదికగా సజ్జల రామకృష్ణా రెడ్డి కర్త, కర్మ, క్రియగా మళ్ళీ తప్పుడు కేసులు పెట్టే కుట్రకు తెరలేపారు. కేసుతో సంబంధం లేకుండానే ఛైర్మన్ గా ఉన్న నన్ను, సీనియర్ జియంగా ఉన్న ప్రసాద్ ని, సంగం డైరీలో పనిచేస్తున్న ఉద్యోగులను, కాంట్రాక్టర్లను ఉద్దేశపూర్వకంగా కేసుతో సంబంధం లేకపోయినా అక్రమంగా అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారనీ ఆయన విమర్శించారు. సంగం ప్రతిష్టను దెబ్బతీయాలన్న లక్ష్యంలో భాగంగానే కుట్ర చేస్తున్నారు. సంగం డైరీ అనేది ఒక వ్యవస్థ రోజుకు 2 లక్షల మంది పాల రైతులు, వందల సొసైటీలు ద్వారా పాలు సరఫరా చేస్తున్నాం. పాడి రైతులను గౌరవించే సంస్థ సంగం డెయిరీ. పాల రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. పాడి రైతుల ముసుగులో సంగం డైరీ ముందు విధ్వంసం చేసేందుకు కొంత మంది పక్కజిల్లా నుండి వస్తే వారికి వత్తాసు ఎవరుపలికారో స్పష్టంగా కనిపిస్తోంది. సంగం డెయిరీ ప్రతి రైతును గౌరవిస్తుందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి కొందరు వస్తున్నారని సాక్షి ఛానల్ ప్రతినిధులకు ముందుగానే ఎలా తెలిసింది. దీనిని బట్టి చూస్తే సియం కార్యాలయం డైరెక్షన్ లోనే ముందస్తు వ్యూహంలో భాగంగానే ఇదంతా జరిగిందని స్పష్టమౌతుంది. గతంలో అనేక సందర్భాల్లో ద్వారకామాయి డెయిరీ ఫాం దగ్గరకు వెళ్ళి బోనస్ ఇవ్వాలంటే పాలు పోయమని అడిగేందుకు వెళ్ళిన డెయిరీ ఉద్యోగలును నిర్భందించారు. సంగం డెయిరీ లో ధర నిర్ణయించినా, బోనస్ ఇచ్చినా విధాన పరమైన నిర్ణయాలతో నడుస్తోందన్నారు. సంగం కి వ్యక్తులతో అగ్రిమెంట్లు ఉండబోవనన్నారు. అగ్రిమెంట్లు విషయంపై అక్కడున్న పోలీసు అధికారులకు వివరించామన్నారు. చెల్లించాల్సిన దాని ప్రకారం సంగం డెయిరీ చెల్లిస్తుందే తప్ప వాళ్ళ ఇష్ట ప్రకారం చెల్లించదని పోలీసులకు అప్పుడే స్పష్టం చేశామన్నారు. కొంత మంది ఉద్దేశ పూర్తకంగా రైతులు వస్తే సంగం డెయిరీ ప్రతినిధులు దాడి చేశారని దుష్ప్రచారం చేస్తున్నారు. ద్వారకామాయి డెయిరీ తో జరిగిన అగ్రిమెంట్ లో ప్రస్తుతం ముద్దాయిగా ఉన్న రాము లేడని కోర్టులో కూడ స్పష్టం చేశామన్నారు. మహలక్ష్మి , కిషోర్ అనే వ్యక్తులు ద్వారకామాయి డెయిరీ లో జాయింట్ ఎకౌంట్ ఆపరేట్ చేస్తున్నామని న్యాయస్ధానానికి వివరాలు అందజేశాం. ప్రభుత్వం నుండి వచ్చిన ఒత్తిడి మేరకు తనతోపాటు, డైరీ అసిస్టెంట్ మేనేజర్ పేర్లను 14, 15వ ముద్దాయిలుగా చేర్చారన్నారు. సియం కార్యాలయం వేదికగా కుట్ర జరగకపోతే ఇదెలా సాధ్యమవుతుందన్నారు. సిసి టీవి ఫుటేజ్ గురించి పోలీసులు పెద్ద సీన్ క్రియేట్ చేశారు. సిసిటివి ఫుటేజ్‌ను కోర్టులో అందజేశాం. డైరీ ముందు ఎలాంటి సంఘటన జరగలేదని దీంతో స్పష్టమైంది. శుక్రవారం సాయంత్రం రాత్రి సమయంలో కార్యాలయం వేళలు ముగిసిన తరువాత సిఐ, ఎస్ లు వచ్చి సిసిటివి ఫుటేజ్ కావాలని నోటీసు ఇచ్చారు. మేం 21 తారీఖు రిప్లై పంపినా వాటిని తీసుకోకుండా తాత్సర్యం చేసి 24 తారీఖు మధ్యాహ్నం తీసుకున్నారు. శుక్రవారం సంగం డెయిరీ వద్ద నానా హంగామా చేసి పాలవాహనాలను డెయిరీ లోకి రాకుండా అడ్డుకుని పోలీసులు నష్టం కలిగించారు. పోలీసులు చట్టానికి జవాబుదారిగా కాకుండా వైకాపా నేతలకు ఊడిగం చేయలన్న దృక్పథంతో ఉన్నారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదన్నారు.సంగం డైరీ ప్రతిష్టను దెబ్బతీయాలన్నకుట్రను ఎదుర్కొంటామన్నారు. పాడి రైతుల మీద సంగం డెయిరీ దాడి చేయటం అన్నది జరగదన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తిని చేబ్రోలు పోలీసులు ఇంటి అల్లుడిని చూసినట్లు ఎస్కార్ట్ ఇచ్చి మరీ రాచమర్యాదలు చేస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారు టిడిపి వారైతే వైకాపా ఎమ్మెల్యేను వారు ఎందుకు కలిశారని ప్రశ్నించారు. సంగం డైరీలో రాజకీయాలు ఉండవు. పాడి రైతులంతా మాకు సమానమే. ద్వారకామాయికి సంబంధించి ఇప్పటి వరకు సమస్యపై మాదృష్టికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయలేదన్నారు. రైతుల ముసుగులో కిరాయి మూకలు సంగండైరీలో విధ్వంసం సృష్టించాలన్న ప్రయత్నం చేశారు. మేం లేకపోయినా మాపేర్లు పెట్టమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సజ్జల అదేశాల మేరకు ఐజీని కలిసిన మాట వాస్తవమా..కాదా అని నరేంద్ర ప్రశ్నించారు. ఎవరైతే ప్రజల తరుపున పోరాడే వారు, గొంతు వినిపించేవారు, టిడిపి తరుపున క్రియాశీలకంగా పనిచేసేవారిని టార్గెట్ గా చేసుకునే ఈ కేసులు పెట్టారు. పాడి రైతుల ముసుగులో సంగం డైరీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాన్ని చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. దీనిపై సివిల్, క్రిమినల్ కేసులు వేస్తామన్నారు. డైరీలోకి పాలు రాకుండా, బయటకు పాలు వెళ్ళకుండా అడ్డుకున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. ఏ దురుద్ధేశం లేకపోతే 5 కారుల్లో నలభైమంది ఎందుకు వచ్చారని నరేంద్ర నిలదీశారు. ప్లేకార్డులతోపాటు, రైతుల ముసుగులో దాడిచేసేందుకు రాడ్లు కూడా తీసుకుని వచ్చినా పోలీసులు వాటిని బహిర్గతం చేయలేదన్నారు. సంగం డైరీ ఎవరితోనూ వ్యక్తిగత మైన అగ్రిమెంట్లు చేయటం జరగదన్నారు. అన్నీ విధానపరమైన నిర్ణయాలే ఉంటాయన్నారు. సంగండైరీ ప్రతిష్టను దెబ్బతీయలనుకునే ఎవరిపైనైనా చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సంగం డెయిరీ డైరెక్టర్లు కంచర్ల శివరామయ్య, వలివేటి ధర్మారావు, గొల్లపూడి శ్రీనివాసరావు, బొర్రు రామారావు, కట్టా జగన్మోహన్రావు, పులుకూరి శ్రీనివాసరావు, శేషకుమారి, మరీదు వెంకటేశ్వరరావు, దేవిరెడ్డి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగం మహొన్నతం

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ లా డేను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు మాట్లాడుతూ విద్యార్థులు న్యాయశాస్త్రాన్ని అభ్యసించి సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం దక్కేలా కృషి చేయాలన్నారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజు కొత్త విషయాలను, సరికొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. భారత పౌరులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడుటకు రాజ్యాంగంలో సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కు, దోపిడీను నిరోధించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, విద్య, సాంస్కృతిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచి వీటి పరిరక్షణ బాధ్యతలను న్యాయస్థానాలకు అప్పగించిందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఢిల్లీలోని యూనివర్సిటీ ఆఫ్ లా ఫ్యాకల్టీ డాక్టర్ పరిక్షెత్ సిరోహి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయరేనని పేర్కొన్నారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతిరోజు సమాజంలో ఎటువంటి సంఘటనలు, పరిణామాలు సంభవిస్తున్నాయో గమనిస్తూ ఉండాలన్నారు. న్యాయవాది వృత్తి సవాళ్లతో కూడుకున్నదని, ఇందులో రాణించాలనుకునే విద్యార్థులు పుస్తకాలు, జర్నల్స్ బాగా చదవాలన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందు వలన న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. నేషనల్ లా డేను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీలలో సత్తాచాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, మెమోంటోలను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయులు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటూరులో 330 బస్తాల పిడిఎస్ బియ్యం స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

సదరు షాపు డీలర్ "230" బస్తాల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించేందుకు నిల్వ చేసినట్లు కనుగొన్నారు. దీంతో షాపులో వున్న మొత్తం 330 బస్తాల బియ్యము (165 క్వింటాళ్ళు) స్వాధీన పరచుకొని ఎఫ్ పి. షాపు డీలర్ ఉగ్గం శకుంతలపై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక సివిల్ సప్లయి డిప్యూటీ తహసిల్దార్‌ని విజిలెన్సు అధికారులు ఆదేశించారు. తనిఖీలలో విజిలెన్సు ఇన్స్పెక్టర్స్ ఎ.శ్రీహరి రావు, ఎస్. శ్రీని వాసులు రెడ్డి, తహశీల్దార్ కె.నాగమల్లేశ్వరరావు, స్థానిక పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ పాల్గొన్నారు.

**80 గ్యాస్ సిలిండర్ల స్వాధీనం**

విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో శనివారం గుంటూరు నగరంలో 80 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు స్థానిక సివిల్ సప్లైస్ శాఖ అధికారులతో కలసి గుంటూరు నగరంపాలెం "చౌకింగ్ హెూటల్" వద్ద గ్యాస్ సిలిండర్ల లోడ్ తో వున్న లారీ ఏపీ39. యు యం 8684ని తనిఖీ చేయగా నకిలీ చిరునామాలతో డెలివరీ చలానాలు కనుగొన్నారు.. వాహనములో ఉన్న కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దుర్గా సాయి గ్యాస్ ఏజెన్సీ (సూపర్ గ్యాస్ ) విజయవాడ విగా గుర్తించారు. సదరు వాహనములో గ్యాస్ కిట్టు, వేయింగ్ మిషన్, ఫైర్ ఎస్టింగ్విష్ లు లేవు. సదరు వాహనములో గ్యాస్ సిలిండర్లు ఓవర్ లోడ్ తో ఉన్నట్లు కూడా కనుగొన్నారు. అంతట వాహనములోని 71 ఫుల్ గ్యాస్ సిలిండర్లు. 9 ఖాళీ సిలిండర్లు మొత్తం 80 సిలిండర్లు స్వాధీన పరచుకొని, గుంటూరు అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారిని నిత్యావసర సరుకుల చట్టం 6-ఎ క్రింద కేసులు నమోదు చేయవలసినదిగా విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు రెడ్డి, తహశీల్దార్ కె.నాగ మల్లేశ్వర రావు, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెల్లో పెట్టి చూసుకున్న 'గురజాల' వదిలేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఊహగాహనాలకు తెరతీస్తుంటారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కాసు అన్నారు. వైసిపి అధినేత వైయస్ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో తొలిసారిగా గురజాల నుంచి పోటీ చేశానని, 2019 ఎన్నికల ప్రచారంలో గెలిపిస్తే గురజాల గుండెల్లో పెట్టుకొని చూస్తామని చెప్పినట్లు అనుకున్నట్లుగానే గురజాల ప్రజలు గెలిపించాలని, ఇక్కడి ప్రజల రుణం తీర్చుకునే వరకు ఇక్కడ నుంచి కదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే కాసు మరోసారి స్పష్టం చేశారు.గత నాలుగున్నర సంవత్సరాలుగా గురజాల నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాల కరపత్రాన్ని నాయకులతో కలిసి విడుదల చేశారు. నియోజక వర్గాన్ని రూ.3471 కోట్ల తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా వేలకోట్ల రూపాయలు నిధులను గురజాల నియోజక వర్గానికి తీసుకువచ్చి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలపాలన్నదే ప్రధాన ఏజెండాగా పనిచేస్తున్నానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి ఇంటికి మంచినీరు అందించటమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. దీనికి సంబంధించి నియోజక వర్గంలోని పలు గ్రామాలలో టెండర్లకు సంబంధించి పనులు పూర్తి చేయడం జరిగిందని, మరి కొద్ది రోజులలో మిగిలిన గ్రామాలలో టెండర్లు పిలుస్తామన్నారు. అలాగే పిడుగురాళ్ల పట్టణానికి ఇప్పటికే పదివేల మంచినీటికి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, మరో రెండు నెలలలో పట్టణంలోనే ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గురజాల పట్టణాని వైసీపీ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే దాచుపల్లి ని కూడా మున్సిపాలిటీ చేసామని అన్నారు. ఇకపోతే రోడ్ల అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం గత పాలకుల కంటే మెరుగ్గా పనిచేస్తుందని, దీనికి తార్కాణంగా గురజాల, దాచేపల్లి ప్రధాన రహదారి, దాచేపల్లి బైపాస్ నిర్మాణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలలో సుమారు 81 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే పిడుగురాళ్ల పట్టణానికి ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ నియంత్రణకు నిర్మిస్తున్న బైపాస్ పనులు లోనే రెండు మూడు నెలలలోనే పూర్తవుతుందన్నారు. ఇప్పటికే బైపాస్ సంబంధించి రైల్వే బ్రిడ్జికి గడ్డర్లను తీసుకురావడం జరిగిందన్నారు. కొంతమేర బైపాస్ నిర్మాణం ఆలస్యం జరిగినప్పటికీ తమ ప్రభుత్వం హయాంలోనే బైపాస్ పూర్తవుతుందన్నారు. దీనికి తోడు బైపాస్ నిర్మాణానికి కాంట్రాక్టర్ నిధులు సమకూర్చుకునేలా చేయటం జరిగిందన్నారు. పట్టణంలోనే జానపాడు రోడ్డు రైల్వే ట్రాక్ వద్ద ప్లేయివర్ నిర్మాణానికి 52 కోట్లు నిధులను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో మంజూరు చేయించామన్నారు. దేశం మొత్తం 33 బ్రిడ్జిలకు అనుమతి ఇస్తే అందులో పిడుగురాళ్ల జానపాడు రోడ్డు ప్లే అవర్ ఒకటి అని ఇది వైసిపి ఘనతని అన్నారు. అలాగే పల్నాడు కి మణిహారం మెడికల్ కాలేజీ గురజాల నియోజకవర్గం లో నిర్మించడం జరుగుతుందన్నారు. మెడికల్ కాలేజీ తో పాటు 600 పడకలతో ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, పల్నాడు తో పాటు ఇతర ప్రాంతాల ప్రజలకు ఇక్కడ అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుతాయి అన్నారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. వీటిలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయటం జరుగుతుందని, అలాగే అగ్రికల్చర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇకపోతే నియోజకవర్గంలో సామాజిక అభివృద్ధికి పాటుపడ్డానని, అన్ని వర్గాలను రాజకీయంగా అభివృద్ధి చేశానని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ముస్లింలను రాజకీయంగా ఆనగదొక్కారని, కానీ నేడు ముస్లింలకు తగిన గౌరవాన్ని కల్పించేమని, గురజాల మున్సిపాలిటీ, పిడుగురాళ్ల మార్కెట్ యార్డు, మాచవరం ఎంపీపీ స్థానాలలో ముస్లింలను ఎంపిక చేసామన్నారు. ఓసి రంగంలో కూడా రాష్ట్రస్థాయి, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పలు పదవులను ఇచ్చి గౌరవించామన్నారు. గతంలో కంటే నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలను రాజకీయ రంగంలో అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ కు దీటుగా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గతంలో పాఠశాలలకు మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారని, తరగతి గదులలో కూర్చునేందుకు కూడా సౌకర్యాలు సక్రమంగా ఉండేవి కావు అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమంలో అధిక ప్రాధాన్యత విద్యారంగంపై పెట్టారని తద్వారా నాడు నేడు కార్యక్రమం ఏర్పాటు చేసి రాష్ట్రంలోని పాఠశాలల రూపురేఖలను మార్చి వేశారన్నారు. అలాగే పేద విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు తొలగించేందుకు అమ్మఒడి కార్యక్రమం ద్వారా సంవత్సరానికి 13వేల రూపాయలు అందిస్తు న్నామన్నారు. దీనికి తోడు విద్యార్థులకు నేటి ప్రపంచాన్ని తట్టుకునేలా అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తనపై ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. తన చిటు విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని, తాను గురజాల నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకునే వరకు ఇక్కడ నుండి కదిలే ప్రసక్తే లేదని, ఇదే తన చివరి మాటగా ప్రజలు గమనించాలని కోరారు. రాబోయే ఎన్నికలలో నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ఏజెండాగా రాబోయే ఎన్నికలకు వెళ్తానన్నారు. ఈసారి భారీ మెజార్టీతో గురజాల నియోజక వర్గంలో గెలిచి తాను అన్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు పూర్తి పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


**పత్రికా ప్రకటన**

నా క్లయింటు అయిన అన్నపరెడ్డి సాంబశివ రావు S/o. పెద్ద వెంకటేశ్వర్లు, డోర్ నెం. 28-22/1, సుబ్బయ్యతోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా వారి నుంచి సమాచారం పొంది యీ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయటమేమనగా.

నా క్లయింటు అమ్మమ్మ గారైన అన్నపరెడ్డి చిలకమ్మ గారు ది.04.10.1979వ తేదీన నా క్లయింటు తల్లి గారైన అన్నపరెడ్డి యల్లమ్మ గారి పేరిటకు శెటిల్మెంటు దస్తావేజు వ్రాయించి శ్రీ చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో ద.నెం. 3073/1979 రుగా రిజిష్టరు చేసియున్నారు. ది. 20.11.2023వ తేదీన సదరు ఒరిజినల్ దస్తావేజును నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసుకు తీసుకు వెళ్ళే సందర్భములో మార్గమధ్యమున ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఎంత వెదికననూ కనిపించలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు.

సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.3073/1979, తేది: 04.10.1979 (ఒరిజినల్)

కాంటాక్ట్ నెం. 6281489008 (అన్నపరెడ్డి సాంబశివరావు).

దాసరి చిట్టిబాబు, అడ్వకేట్,
సంజీవనగర్, చిలకలూరిపేట.
సెల్ : 9908061232

# రాష్ట్ర సంపదను పెంచడం చంద్రబాబు నాయుడుకే సాధ్యం: కన్నా



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాష్ట్ర సంపదను పెం చడం... అభి వృద్ధి చేయటం... టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని టిడిపి నియోజ కవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణము లోని29 వ వార్డులో శుక్రవారం రాత్రి "బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం జరిగింది. ఒక ఛాన్స్ పేరుతో వైఎస్ జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నాడని, ప్రజలపై పన్నుల భారం మోపారని కన్నా దుయ్య బట్టారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతు ందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూకే సులు నమోదు చేసి జైలు పంపుతు న్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వానికి చరమ గీతం పాడాలన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు నారా చంద్రబాబు నాయుడు తో ముడిపడి ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, రాష్ట్ర నాయకులు చౌటా శ్రీనివాసరావు, భీమినేని వందనా దేవి, ఎల్లినేడి లక్ష్మి తులసి, నూరు భాష జానీ బాబు, జానీ భాష, అబ్దుల్ నబీ, బాబు, సుభాని, అబ్దుల్ రహీం దొడ్లేరు సైదా షేక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు చర్యలు

**- బేరింగ్ మౌలాలి**



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పట్టణంలోని పదో వార్డులో గ్యాస్ గోడా న్ పక్క బజార్ లో మంచినీటి సరఫరా సక్రమంగా లేదు. దీనితో స్థానికి వార్డు కౌన్సెలర్ బేరింగ్ మౌలాలి తక్షణమే స్పందించారు. మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా యుద్ధ ప్రాతిపాధికన చర్యలు చేపటట్టారు. ఈ కార్యక్రమంలో పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తో పాటు షేక్ ఖాజావలి, ప్రకాష్, నాని, మున్సిపల్ సిబ్బంది వున్నారు.

## మెడికల్ కాలేజీ పరిసరాలను పరిశీలించిన డిఎంఓ



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: మెడికల్ కాలేజీ పరిసరాలను జిల్లా మలేరియా నివారణ అధికారి రత్నాకర్ శనివారం పరిశీలించారు. పల్నాడు మెడికల్ కాలేజీ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న కార్మికుల వసతి గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నివాస గృహాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. మురుగునీరు, నీటి నిలువల ప్రాంతాలలో దోమలు వృద్ధి చెంది తద్వారా చికెన్ గున్యా, డెంగ్యూ రోగాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. వైద్య సిబ్బంది ప్రతి శుక్రవారం దోమల నివారణకు ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వైద్య సిబ్బందికి సహకరించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాలపాడు ఆసుపత్రి సూపర్వైజర్ ప్రభాకర్, ఆరోగ్య కార్యకర్తలు జైపాల్, సుజాత తో పాటు మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది శ్రీనివాసరావు, రహీం,తదితరులు పాల్గొన్నారు.

# 'చలో విజయవాడ మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి'




పెదకూరపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు వ్య తి రేకవిధానాలకు నిరసనగా రైతు సంఘాల సమన్వయ సమితి మరియు కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వరయంలో ఈనెల 27, 28తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో జరిగే మహాధర్నా ను జయప్రద చేయాలని పెద కూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పెదకూరపాడు లో శనివారం హమాలీలు సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వవలసిన అర్థిక సహాయము గత 4 సంవత్సరములుగా నిలిపివేయడం దారుణమని,భవన నిర్మాణ కార్మికుల కష్టం దోచుకున్న ఏ ప్రభుత్వము అదికారములో నిలవ లేదన్నారు. రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం ఇవ్వక పోవటం హేయమైన చర్య అని అన్నారు. ఏఐటి యు సి కార్యదర్శి టి ప్రసాదు మాట్లాడుతూ భీమా తాలూకు ఇవ్వవలసిన అర్థిక సహాయము కూడా ఇవ్వక కార్మికుల నోట్లో మన్నుకొట్టారని అన్నారు. కావున ఈనెల 27,28, తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా అర్థాకలితో గడుపుతున్న ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రైతు ఆత్మహత్యల ను, ఆపాలని, విద్యుత్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమములో రాజారత్నం, సుధాకర్ చిన్న నాగేశ్వరరావు,యాకోబు ఏడుకొండలు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పదవుల కోసం ప్రాకులాడే రక్తం కాదు: డాక్టర్ కోడెల శివరాం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: పదవుల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టి ఊసరవెల్లి లాగా రోజుకో పార్టీ జెండా మార్చే రక్తం కోడెల బిడ్డది కాదని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం ధ్వజమెత్తారు. తండ్రి ఆశయాలను కొనసాగించేందుకు తలపెట్టిన ఇంటింటికి మీ కోడెల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సత్తెనపల్లి రూరల్ మండలం గండ్లూరు గ్రామంలో యువ నేత డాక్టర్ కోడెల శివరాం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యువ నేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ ప్రజా సేవకై తన చివరి శ్వాస వరకు పోరాడిన తన తండ్రి ఆశయాలే ధ్యేయంగా, సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాబోయే 2024 ఎన్నికల్లో తాను శాసనసభ్యుని గా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కచ్చితంగా పోటీ చేస్తానని డాక్టర్ కోడెల శివరాం తేల్చి చెప్పారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, సత్తెనపల్లి నియోజ కవర్గంలో గెలిచేది తెలుగుదేశం పార్టీ నేనని, సత్తెనపల్లి నియోజకవర్గ నుండి శాసనసభ్యునిగా తాను అసెం బ్లీలో అడుగుపెట్టడం ఖాయమని యువ నేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. తమ అభిమాన నాయకుని కుమారుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం తమ గ్రామానికి రాకపట్ల గ్రామస్తులంత్ర హర్షం వ్యక్తం చేస్తూ సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కోడెల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం



పెదకూరపాడు మేజర్ న్యూస్: అమరావతి మండల పరిధి లోని అత్తులూరు,దిడుగు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యా ప్తంగా ప్రతిష్టాత్మకం గా చేపట్టిన "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శనివారం పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను గ్రామస్తులకు వివరించారు. ఆన్లైన్ రిజిస్టర్ చేయించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైకాపా అరాచక పాలననుఅంత మొందించాలని రానున్న ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. మేనిఫెస్టో సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల టిడిపి నాయకులు కన్నదార వసంతరావు, షేక్ జానీ, నెట్టెం హరిబాబు, శ్రీనివాసరావు, వెంకట్రావు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొత్త నెల్లూరులో చోరీకి యత్నం



ఈపూరు, మేజర్‌న్యూస్:మండలంలోని కొత్త నెల్లూరు గ్రామంలో ఒక ఇంట్లో చోరీకి యత్నం జరిగింది.గ్రామానికి చెందిన పెద్దినేని సుబ్బారావు కుటుంబంతో కలిసి తెలంగాణలోని మిర్యాలగూడ దగ్గర పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తుంటారు. వ్యవసాయ నిమిత్తం వెళుతూ ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. ఇంటికి తాళాలు వేసి వారు లేనిది గమనించిన దొంగలు శుక్రవారం రాత్రి పహరి దూకి వరండాలోకి ప్రవేశించి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్ళి స్క్రూ డ్రైవర్ సహాయంతో బీరువా తాళాలు తెరిచి అందులో ఉన్న చీరలన్నీ బయటపడేసి బీరువాలో ఉన్న 2500 నగదు తీసుకుని వెళ్లిపోయారు.మిర్యాలగూడ వద్ద ఉన్న సుబ్బారావుకి ఇంటి చూపు చుట్టుపక్కల వారు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఆయన కుటుంబ సభ్యులతో వచ్చి ఇంట్లో ఉంచిన వస్తువులు,బీరువాలో ఉంచిన విలువైన డాక్యుమెంట్లు వెతకగా వున్నాయి.ఇంట్లో ఏమీ చోరీకి గురి కాలేదని బీరువాలో ఉంచిన 2500 నగదు మాత్రమే తీసుకొని వెళ్లారని వారు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

## డప్పు కళాకారుడు ప్రసన్నకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నాదెండ్ల, మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన డప్పు కళాకారుడు దావులూరు ప్రసన్నకుమార్ కుటుంబానికి అమరావతి పరిరక్షణ సమితి గుంటూరు జేఏసీ నేత పి. వి మల్లికార్జున రావు, ప్రజా గాయకుడు అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి పివి రమణ నేతృత్వంలో లక్ష రూపాయల చెక్కును ప్రసన్నకుమార్ సతీమణి దావులూరు ఝాన్సీ కి శనివారం అందించారు. టీవీ మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో ఇంకా అమరావతి ఉద్యమంలో ప్రజానీకాన్ని తన డప్పు శబ్దం ద్వారా తన ఆట ద్వారా పాట ద్వారా ప్రజలను చైతన్యం చేశారని కొనియాడారు. కళాకారుడు ప్రసన్న మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా గాయకుడు పివి రమణ మాట్లాడుతూ చిన్నతనం నుంచే ప్రజా కళల పట్ల ఆకర్షితుడై ప్రజల కోసం పని చేశారని. చిన్న వయసులోనే మరణించడం కళాకారులను కలిసివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సందర్భంగా ప్రసన్న కుటుంబానికి కొంతమంది చేయుతతో అందించిన లక్ష రూపాయల చెక్కును టివి మల్లికార్జున్ రావు అందించారు. ఈ కార్యక్రమంలో పి.నీలిమ, కల్పన, లెనీనా, చల్లపల్లి కిన్నర్ ,బిల్లా నాగరాజు నవీన్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# నగదు రహిత వైద్యం అందించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా నాయకులు నూతనంగా విధుల్లో చేరిన గుంటూరు జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ సిహెచ్ విజయ ప్రకాష్ ని శనివారం కలిశారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, విశ్రాంత ఉద్యోగులకు అన్ని ప్రభుత్వ నెట్వర్క్ హాస్పిటల్స్ నందు అన్ని రకాల జబ్బులకు నగదు రహిత వైద్యం అందించాలని విజ్ఞాపన పత్రం అందజేశారు., గుంటూరు జన రల్ హాస్పిటల్ నందు ఎంప్లాయిస్ హెల్త్ స్కీము క్రింద ఏర్పాటు చేసిన వార్డు నందు ప్రతిరోజూ డాక్టర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవా లని కోరారు. గుంటూరు జనరల్ హాస్పిటల్ లో ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలందు ప్రాధాన్యత కల్పించాలని వారు కోరారుప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి, సమ స్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వాటిపై స్పందిస్తూ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ గారు అన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారుఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, జిల్లా సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్, నగరశాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శులు దక్షిణామూర్తి, భరత్ కుమార్, లక్ష్మీనారాయణ, నాగభూషణం, జిల్లా పెన్షనర్ల సంఘం కార్యదర్శి మత్తయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి హనుమంతరావు, ఉపాధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సెల్ ఆర్ తో కళ్ళం ఒప్పందం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ : గుంటూరు నగర శివారు కళ్ళం హరనాథరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రముఖ సాఫ్ట్వేర్ ఎడ్యుటెక్ కంపెనీ ఎక్సెల్ ఆర్, బెంగళూరుతో అవగాహన ఒప్పందమును కుదుర్చు కున్నట్లు కళాశాల డైరెక్టర్ ఎం. ఉమాశంకర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎం ఓ యు లో భాగంగా ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి మరియు అధ్యాపకుడు నూతన సాంకేతిక అంశాల పై ఎక్సెల్ ఆర్ ద్వారా ప్రముఖ కార్పొరేట్ కంపెనీల సాఫ్ట్వేర్ ఇంజనీర్లు తో శిక్షణ ఇవ్వబడటం జరుగుతుందని సూచించారు. స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ఇంటర్న్షిప్ లు చేయడానికి సహాయ సహకారాలు అందిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎస్ బి రెడ్డి తెలిపారు. ఈ ఎం ఓ యు లో శిక్షణ మరియు ఇంటర్న్షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కార్పొరేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు పొందుతారని కళాశాల ఉపాధిశిక్షణ అధికారి డాక్టర్ పి ఎల్ మాధవ రావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇంజనీరింగ్ విభాగం అధిపతులు, అధ్యాపకులు పాల్గొని అభినందలను తెలియచేశారు.

# చలమయ్య కాలేజీ విద్యార్థినికి గోల్డ్ మెడల్



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య, కర్పూరపు వెంకట నారాయణ కళాశాల విద్యార్థిని తుపాకుల నాగజ్యోతి వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ నేపధ్యంలో శనివారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కార్య దర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు, సహ కార్యదర్శి మాజేటి ప్రసాద్ చేతుల మీదుగా నాగ జ్యోతిని ఘనం గా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ ప్రభు మాట్లాడుతూ ఆచార్య నాగర్జున యూనివర్సిటీ నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీల్లో వెయిట్ లిఫ్టింగ్ 81కేజీల విభాగంలో నాగజ్యోతి బంగారు పతకం సాధించి కళాశాల ఖ్యాతిని పెంచింద న్నారు. విద్యతో పాటు క్రీడలలో రాణించడం అభినందనీయమన్నారు. సహ కార్యద ర్శి మాజేటి ప్రసాద్ మాట్లాడుతూ నాగజ్యోతి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకా క్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, విద్యార్థిని తండ్రి తుపాకుల శ్రీనివాసరావు, కోచ్ కమృద్దీన్, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో గాయపడిన టీడీపీ కార్యకర్తకి మన్నవ ఆర్థిక సహాయం



గుంటూరు, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని 52వ డివిజన్ టిడిపి సెక్రటరీ రాజేశ్వరరావు ను పరామర్శించి, వారికీ మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, పశ్చిమ టిడిపి నాయకులు మన్నవ మోహన కృష్ణ. రాజేశ్వరరావు స్వగృహంలో ఆయనను పరామర్శించి ఆయనకు ఆర్థిక సహాయాన్ని మన్నవ మోహన కృష్ణ అందజేశారు. ప్రమాదం జరిగిన వివరాలను తెలుసుకొని మెరుగైన చికిత్స చేసుకోవాలని సూచించారు. రాజేశ్వరరావు కుటుంబాన్ని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోహన కృష్ణ మాట్లాడు తూ టిడిపి కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. టిడిపి అభ్యున్నతికి పాటుపడుతున్న రాజేశ్వర రావు త్వరగా కోలుకోవాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. టిడిపి కార్యకర్తల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు, లోకేష్ గారు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారన్నారు. కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయమని మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో చైల్డ్ హోమ్ కు ఉపకరణాల అందజేత



పొన్నూరు మేజర్ న్యూస్ : విద్యా వైద్య రంగాలలో ఇన్నర్ వీల్ క్లబ్ చేస్తున్న సేవలు అమోఘమని ఇన్నర్ వీల్ క్లబ్ 315 చైర్మన్ విజయలక్ష్మి పేర్కొన్నారు. పొన్నూరు ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ విజిట్ సందర్భంగా మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు లోని చైల్డ్ హోమ్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైల్డ్ హోమ్ లోని అనాధ పిల్లలకు పొన్నూరు వారి ఆధ్వర్యంలో ఆడపిల్లలకు రూ 30000 రూపాయలు విలువ కలిగిన సైకిళ్లు, వంట సామాగ్రి ,కుర్చీలు, శానిటరీ నాప్కిన్స్ ప్లాస్టిక్ సామాగ్రి మరియు ఇతర ఉపకరణాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ విజయలక్ష్మి మాట్లాడుతూ తన చైర్మన్ విజిట్ ఇటువంటి అనాధ ఆశ్రమాలలో చేయటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించడంలో ముందున్నదన్నారు. పొన్నూరు క్లబ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ సెంటెనయర్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సరోజినీ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు సీఎం అవ్వాలని రాజధాని నుండి టిడిపి అభిమాని పాదయాత్ర



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతంలోని దొండపాడు గ్రామం నుండి చంద్రబాబు సీఎం అవ్వాలని తెలుగుదేశం పార్టీ అభిమాని నెలకుదుటి రవితేజ పాదయాత్రకు పూనుకున్నారు శనివారం దొండపాడు గ్రామం నుండి కాలిబాటన బయలుదేరి తిరుపతికి పైనమయ్యారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీటీసీ నెలకుదుటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దొండపాడు గ్రామం నుంచి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని శ్రీ వెంకన్న స్వామి దగ్గరకు పాదయాత్ర వెళ్తున్నట్లు పేర్కొన్నారు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని అదే విధంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని ఆశాభవాన్ని వ్యక్తం చేస్తూ ఈ పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు పాదయాత్రలో ఎటువంటి విఘ్నాలు కలగకుండా పాదయాత్ర సాగిపోవాలని కోరుకున్నట్లు టిడిపి అభిమానులు సీనియర్ కార్యకర్త నెలకుదుటి చందు తెలిపారు.

# వెంకన్న సన్నిధిలో డొక్కా ప్రత్యేక పూజలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్ర మాజీ మంత్రి గుంటూరు పార్లమెంటరీ వైసీపీ అధ్యక్షుడు డొక్కా మాణిక్ వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు శనివారం ఆలయానికి చేరుకొని దేవదేవుడైన వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నారు ఈ సందర్భంగా భక్తులు కు అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు డొక్కా అభిమానులు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తాం : కీర్తి చేకూరి



గుంటూరు, మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఉండేలా బిఎల్ఓలు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పలు విద్యా సంస్థల్లో ఏఈఆర్ఓలు, బిఎల్ఓలు స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండాలని, ఇప్పటికే వార్డ్ సచివాలయాల వారిగా బిఎల్ఓలు తమ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఉండేలా అవగాహన కల్గించారన్నారు. ఇంకా ఎవరైనా 18 ఏళ్లు నిండి ఓటు లేకుంటే వారికి కూడా ఓటు కల్పించేలా స్వీప్ కార్యక్రమం ద్వారా విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, సూపర్వైజరి అధికార్లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: పాఠశాల విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఈస్ట్ ట్రాఫిక్ సిఐ కోటేశ్వరరావు సూచించారు. ఇటీవల వైజాగ్ లో పాఠశాల విద్యార్థులు వెళ్తున్న ఆటోకు ప్రమాదం జరిగిన నేపథ్యంలో గుంటూరులో తనిఖీలు ముమ్మరం చేశారు. ఆటో డ్రైవర్ ముందు సీట్లో, వెనుక డోర్ తీసి విద్యార్థులను కూర్చోబెట్టరాదని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆటో డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, ఆటోకు ఇన్సూరెన్స్ ఉండాలని వివరించారు.

# కార్తీక పౌర్ణమి ఆదివారం ఆలయ ప్రాంగణములో కోటి దీపోత్సవము, జాల్వా తోరణము



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు కార్తీక పౌర్ణమి పర్వదినము సందర్భముగా ఆదివారము సాయంత్రం గం. 7.00లకు ఆలయ ప్రాంగణములో దేవస్థానము వారిచే శివలింగాకారపు కోటి దీపోత్సవము, ఆలయ ధ్వజస్తంభము వద్ద అర్చకస్వాములు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరము జాల్వా తోరణము పూజ కార్యక్రమము జరుగునని ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో కోటి దీపోత్సవము మరియు జాల్వా తోరణము పూజ కార్యక్రమములలో పాల్గొనవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# మంగళగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆర్కే చేసిన అభివృద్ధి శూన్యం



తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లి మండలంలో రానున్న రోజులలో జనసేన టిడిపి కలిసి సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. శనివారం సాయంత్రం కొలనకొండలోని జనసేన తాడేపల్లి మండల కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఇప్పటంలో 12 కోట్లు ఖర్చుపెట్టి ఆఫ్ కిలోమీటర్ రోడ్డు వేసి అభివృద్ధి అంటే ఎలా అని ప్రశ్నించారు. కుంచనపల్లి నుండి రేవేంద్ర పాడు వెళ్లే రోడ్డుమరి దారుణంగా ఉందని అన్నారు. ఉండవల్లి రోడ్డు, మంగళగిరి నిడమర్రు రోడ్డుల్లో రోజుకి ఒక ఆక్సిడెంట్ జరుగుతుందని నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏ రోడ్డు కూడా అభివృద్ధి చేయలేదని అన్నారు. దుగ్గిరాల మండలం రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని విమర్శించారు. వాళ్ళ ఓట్లు కావాలి గాని వారికి అభివృద్ధి అవసరం లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నేతన్నల విగ్రహం పెడితే సరిపోదని నేతన్నలకు సీటు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. వైసిపి చేసిన తప్పులను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ఎండగడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల యువజన నాయకులు తిరుమల శెట్టి నరసింహా రావు, మండల కార్యదర్శి గాదె బాలమ్మ కొలనకొండ గ్రామ ఉపాధ్యక్షులు గొట్టిపాటి రాజేష్ పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రంలో భక్తులకు సకల సౌకర్యాలు ఎంపీ అయోధ్యరామిరెడ్డి



పెదకాకాని మేజర్ న్యూస్ : దక్షిణ భారత కాశీగా పేరుగాంచిన గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో వేంచేసియున్న ప్రఖ్యాత శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం దర్శించుకోవడానికి ప్రపంచ నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు పెద్దకాకాని వాస్తవ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు శనివారం ఆలయ పరిసర ప్రాంతాలను పంచాయతీ దేవాదాయ ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు ఆలయ తూర్పు భాగంలో రహదారి ఇరువైపులా ఉన్న దుకాణ యజమానులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని సూచించారు ఆలయానికి ఈశాన్యం వైపు ఉన్న నంబూరు రహదారిని ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను తక్షణం ప్రక్కలైనర్ పెట్టి శుభ్రం చేయాలని దేవాలయ అధికారులను సూచించారు ఆలయం ఉత్తర భాగాన చెరువు కట్టపై నిర్మించిన రహదారి ఇరువైపులా మార్జిన్లను సరిచేసి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్కు స్థలాలను నిర్దేశించాలని పార్కింగ్ పాటదారుడు ఆలా ప్రసాద్ కు సూచించారు చెరువుపై అపరి శుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కల ను వెంటనే పరిశుభ్రం చేయాలని పంచాయతీ వారికి సూచించారు చెరువు కట్ట సిసి రోడ్డుకు ఇరువైపులా మొక్కలు ఉండాలని సూచించారు చెరువు చుట్టూ ప్రజల సౌకర్యార్థం నిర్మించిన వాకింగ్ ట్రాక్ సంరక్షణ సమర్థవంతంగా నిర్వర్తించాలని ప్రాక్టీకి ద్విచక్ర వాహనాలను అనుమతించవద్దని సూచించారు జాతీయ రహదారి నుండి ఆలయానికి వచ్చే రహదారి సౌందర్యంగాను అహ్లాదకరంగాను ఉండాలన్నారు రెడ్డి వారి భావి వద్ద రోడ్డుకు ఇరువైపులాగేంద్ర స్వామి పుట్ట కోసం ఏర్పాటుచేసిన స్లాబును పుట్ట కమిటీ సభ్యులు చర్చించుకుని సమన్వయంతో దానిని తొలగించి పుట్టను సహజ సిద్ధంగా ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని స్థానికులకు సూచించారు వృక్షాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు ఆలయ ప్రాంగణంలో కలియతిరిగి ఆలయంలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువచ్చారు పరమ పవిత్రమైన శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆలయంలో పరిశుభ్రత పారిశుధ్యం వేదిక పాటించాలని అదనపు పారిశుధ్య సిబ్బందితో ఆలయ ప్రాంగణం మెరుగుపరిచి ఆలయ పవిత్రతను కాపాడాలని ఆలయ సహాయ కమిషనర్ ఎన్ శ్రీనివాసరెడ్డికి ఎంపీ అయోధ్యరామిరెడ్డి సూచించారు పెదకాకాని సెంటర్ నుండి శివాలయం వరకు నూతనంగా నిర్మించిన రహదారి పై నూతనంగా నిర్మించిన డివైడర్ అందులో నీ పూల మొక్కల సంరక్షణ పంచాయతీ రోడ్లను పరిశుభ్రంగా ఉంచడానికి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ సర్పంచ్ కు వివరించారు పరమేశ్వరుని నెలవుతో పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న పెదకాకాని గ్రామాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారికి సూచించారు పంచాయతీ వారు దేవస్థానం వారు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు కార్తీక మాసంలో భక్తుల రద్దీ దృష్ట్యా వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం పోలీసులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు

**పాటదారులు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు ఎంపీ**

సుదూర ప్రాంతాల నుండి పుణ్యక్షేత్రానికి తరలి వచ్చే భక్తుల పట్ల పాటదారులు మర్యాదగా మెలగాలని నిబంధనల ప్రకారం వారు పాడుకున్న టెండర్ ధరలను ఆయా దుకాణాల ముందు పట్టికల రూపంలో ప్రదర్శించి భక్తుల నుండి నిర్దేశించిన ధరలకే వస్తువులను విక్రయించాలని ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి సూచించారు ఆలయ ప్రాంగణం పరిశీలిస్తున్న ఎంపీ వద్దకు ఒక భక్తుడు వచ్చి కొబ్బరి కాయలు పూజా సామాగ్రి పాటదారుడు అవి విక్రయించే సమయంలో అధిక ధరలు వసూలు చేస్తున్నాడని ఎంపీ అయోధ్య రామిరెడ్డికి ఫిర్యాదు చేశారు స్పందించిన ఎంపీ కొబ్బరికాయ కొట్టు దగ్గరికి వెళ్లి పనిచేస్తున్న కార్మికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు మరోసారి ఇలాంటి ఫిర్యాదులు వస్తే దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం పాటదారుడి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆ విధంగా హెచ్చరిక చేయాలని సహా కమిషనర్ ఎన్ శ్రీనివాస్ రెడ్డికి సూచించారు ఎంపీ పర్యటనలో పెదకాకాని సర్పంచ్ గోళ్ళ స్వరూపారాణి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు సహాయ కమిషనర్ ఎన్ శ్రీనివాస్ రెడ్డి వైసీపీ నాయకులు తాడిపోయిన వేణు పఠాన్ మస్తాన్ ఖాన్ పాలకమండలి సభ్యులు మల్లేశ్వరరావు అంజిబాబు ఏటీఎం తదితరులు ఉన్నారు

# చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు గ్యారెంటీ : తెనాలి శ్రావణ్ కుమార్



గుంటూరు, మేజర్ న్యూస్ చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర భవిష్యత్తు గ్యారెంటీ అని గుంటూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు శనివారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం నేలపాడు అయినవోలు శాఖమూరు గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంట సంక్షేమ పథకాలు దరిచే రాలనే లక్ష్యంగా టిడిపి మేనిఫెస్టో రూపొందించినట్లు వెల్లడించారుటీడీపీ చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసిన వైసీపీ నేతలు తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనే భయంతో వైసిపి నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, అన్నారు కరువు, రోడ్ల దుస్థితి వంటి ప్రజా సమస్యలపై నిలదీస్తుండడంతో.. మతిచలించి వైసీపీ నేతలు మీడియా ముందుకు వచ్చి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు చంద్రబాబునాయుడు బెయిల్ ఆర్డర్‌లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొట్టిన చెంపదెబ్బలకు ఫ్యాన్ రెక్కలు ఇరిగి ఉక్కపోతతో వైసీపీ విలవిలలాడుతోందన్నారు.. ప్రజల డేటాను దొంగలించిన దొంగలే నేడు దొంగ దొంగ అని అరవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల మంది వాలెంటీర్లతో గడపగడపకు వెళ్లి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వైసీపీ బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. ఒకే డోర్ నెంబర్‌తో పదుల సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేసుకుంటున్న నీచమైన చరిత్ర జగన్ రెడ్డిదేనన్నారు. దొంగ ఓట్లలో జగన్ రెడ్డి పీహెచ్ డీ సాధించారని, తిరుపతి, కుప్పం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన జగన్‌రెడ్డి... రానున్న సార్వత్రిక ఎన్నికల్లోను ఇదే పద్ధతిని అవలంభించాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. గడపగడపకూ అంటూ జగన్‌రెడ్డి ముఠా ఇళ్లకు వెళ్తే.. ప్రజలు చీపుర్లతో చీత్కరిస్తుంటే.... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు గత నాలుగున్నరేళ్లుగా జగన్‌రెడ్డి పాలనలో పడుతున్న అవస్థల్ని ప్రజలు పూసగుచ్చి వివరిస్తున్నారని తెలిపారు 2019 ఎన్నికల్లో జగన్ రెడ్డి ఇచ్చిన మేనిఫెస్టోలోని ఒక్క హామీనైనా పక్కాగా అమలు చేశారా? మద్యనిషేధం, ప్రత్యేక హోదా, జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు, పెన్షన్ల పెంపు వంటి ప్రతి హామీపైనా మాట తప్పి మడమ తిప్పి ప్రజల్ని దగా చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు మాజీ మండల ఉపాధ్యక్షుడు పోతురాజు శ్రీనివా సరావు నియోజకవర్గ మహిళా అధ్యక్షులు మైనేని గిరిజ పొన్నం నాగమల్లేశ్వరరావు తరిగోప్పల సాంబశివరావు పాలకాయలు గోపాలరావు జనసేన నాయకులు సవరం వీరయ్య నాగరాజు దళిత జేఏసీ నేత చిలకా బసవయ్య దాదాపు శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరండల్ పేట సిఐగా వెంకటేశ్వరరెడ్డి

గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు అరండల్ పేట సిఐగా ఐ. వెంకటేశ్వర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై 1998 బ్యాచ్ కి చెందిన ఆయన 2011లో సిఐగా పదోన్నతి పొందారు. అనంతరం గురజాల, సూళ్లూరుపేట స్టేషన్ లో పనిచేస్తూ బదిలీపై గుంటూరు వచ్చారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న రామా నాయక్ ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐగా బదిలీపై వెళ్లారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్ రెడ్డి విలేకరులకు తెలిపారు.



## ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ కు కే ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం

తాడేపల్లి మేజర్ న్యూస్ : ప్రముఖ సినీ నటుడు మురళి మోహన్ కు కేఎల్ భీముడు యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. శనివారం యూనివర్సిటీలో 13వ స్థాపనోత్సవం జరిగింది. సైన్స్ పరంగా పరిశోధనలు పురోగతి సాధించాలని, కోవిడ్ 19 ఇప్పటికీ మనతోనే కలిసి ప్రయాణం చేస్తుందని ప్రపంచ సైన్స్ అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం అన్నారు. కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ13వ స్నాతకోత్సవం వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆమె విద్యార్థులను ద్దేశించి మాట్లాడారు. వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లో జరిగిన ఈ వేడుకకు వేలాదిగా విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్య అతిథి ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం, గౌరవ అతిథులు డాక్టర్ సిఎన్ ఆర్ రావు, అతిథి ప్రొఫెసర్ జి.యు.కులకర్ణి, సినీ నటుడు ఎం. మురళీ మోహన్ లకు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ తరుపున చాన్సలర్ డాక్టర్ కోనేరు సత్యన్నారాయణ గౌరవ డాక్టరేట్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం. మాట్లాడుతూ కోవిడ్ 19 మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మానవాళి పరస్పర అనుబంధాన్ని దెబ్బతీసిందన్నారు. అదే సమయంలో సైన్స్ పరంగా ఒకరితో మరొకరు కలిసి భాగ స్వామ్యంతో పరిశోధనలు చేయాడానికి పురిగొల్పిందన్నారు. ఒక సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలో 6 సమర్థవంతమైన వ్యాక్సిన్‌ల అపూర్వమైన అభివృద్ధికి శాస్త్రవేత్తలు కృషి చేశారని తెలిపారు. ప్రజలను భయం, అనిశ్చితి, ఆత్రుత నుండి ఆశలోకి వెళ్లడానికి వ్యాక్సిన్‌లు దోహదపడ్డాయన్నారు. అయితే, ఈ వ్యాక్సిన్‌లను కనుగొనడంలో లేదా తయారు చేయడంలో భాగ స్వామ్యం కాని దేశాలకు కోవిడ్ పెను సవాల్‌గా మారిందన్నారు. ఈ వ్యాక్సిన్‌లను పొందడం చాలా తక్కువ అవకాశం ఉందన్నారు. వ్యాక్సిన్‌లను కలిగి ఉన్న దేశాల వ్యవహార శైలి వైరస్ బలంగా మారేలా చేసిందన్నారు.



కోవిడ్-19 ఇప్పటికీ మనతోనే ఉందన్నారు. మనం సార్స్ వైరస్ -2తో ఎక్కువ కాలం జీవిస్తున్నందున, రోగ లక్షణాల నుండి లేదా తేలికపాటి లేదా లక్షణ రహిత సంక్రమణ నుండి మరియు టీకాలు వేసుకున్న కొంతమంది వ్యక్తులు అనుభవించే అసంబద్ధమైన దీర్ఘకాలిక పరిణామాల నుంచి తాము అనేక కొత్త విషయాలను నేర్చుకుంటున్నామన్నారు. రాబోయే సుదీర్ఘ కోవిడ్ యొక్క సునామీ యొక్క సంగ్రహ అవలోకనం పొందడం ప్రారంభించామన్నారు. విద్య అంటే కేవలం వాస్తవాలు, అంకెలను గుర్తుపెట్టుకోవడం కాదన్నారు. విద్య స్వీయ పరివర్తన కోసమే. "నిజాయితీ మరియు ధర్మం యొక్క మూలం మంచి విద్యలో ఉందని" అని తత్వవేత్త ప్లూటార్క్ అన్నారని గుర్తు చేశారు.. అత్యున్నత విద్య కేవలం మనకు సమాచారాన్ని అందించడమే కాకుండా జీవితాన్ని అన్ని అస్తిత్వాలతో సామరస్యంగా చేస్తుంది. చదువుతున్నప్పుడు, మనస్సులో ఎప్పుడూ యుద్ధం ఉంటుంది, ప్రత్యేకించి విషయం సాంకేతికంగా ఉంటే. వాస్తవానికి ఆలోచనను ఛేదించడానికి మరియు అర్థం చేసుకోవడానికి ఎంత ప్రయత్నం చేయాలన్నారు. ప్రముఖ సినీ నటుడు ఎం.మురళీ మోహన్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగింది ఏలూరు జిల్లాలోని చాటపర్రు గ్రామమని తెలిపారు. పది సాయం చేయడంలో కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది అని అన్నారు. నాటకరంగంపై మక్కువ పెంచుకున్న తాను విజయవాడలోని నటరాజ కళా మండలి తో కలిసి స్టేజ్ డ్రామాలలో చురుకుగా పాల్గొనేవాడిని అని అన్నారు. అనుకోకుండా అదృష్ట వశాత్తు తాను వెతకకుండానే సినిమా రంగంలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. సంవత్సరాలు గడిచేకొద్దీ, చిత్ర పరిశ్రమలో తాను ఇంతింతై వటుడింతై అన్నట్లు ఎదిగినట్లు తెలిపారు. 2023వ సంవత్సరానికి తాను చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. జయభేరి బ్యానర్ ను స్థాపించి దాని ద్వారా 25 చిత్రాలను నిర్మించినట్లు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ మరియు ఆటోమొబైల్ విక్రయాలలోకి కూడా తన వ్యాపారాన్ని విస్తరించానన్నారు, అన్నీ జయభేరి గ్రూప్ అనే ఒకే గొడుగు క్రిందనే వ్యాపారాలు కొనసాగాయన్నారు. యూనివర్శిటీలో పరిశోధనలకు, నూతన ఆవిష్కరణలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తమ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ కంపెనీలలో అత్యధిక 50 లక్షలకు పైగా వార్షిక ప్యాకేజీలతో ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందన్నారు. రానున్న కాలంలో అంతర్జాతీయ కంపెనీలలో కూడా ఉద్యోగాలు పొందేలా కృషిచేస్తున్నామని చెప్పారు. అందుకుగాను యుజిసి నుండి కెఎల్ యుకు వంద కోట్ల రూపాయల వరకు నిధులు కేటాయించబడినట్లు పేర్కొన్నారు. తమ వర్సిటీలో 1200 మంది అత్యంత నిపుణులైన అధ్యాపకులు ఉండగా వారిలో 600 మంది వివిధ విభాగాలలో డాక్టరేట్‌లు సాధించినవారే కావడం విశేషమన్నారు. ఈస్నాతకోత్సవం వేడుకలో యూనివర్శిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, వైస్ చైర్మన్ కోనేరు రాజా హరీన్, ప్రో చాన్సలర్ చాన్సలర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసార దివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## చేనేత ఉద్యమ సూర్యుడు ప్రగడ కోటయ్య

### నేడు ప్రగడ కోటయ్య 29వ వర్ధంతి

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: చేనేత రంగ ప్రియతమ నేత ప్రగడ కోటయ్య. జాతీయ ఉద్యమంతో పాటు చేనేత ఉద్యమానికి చివరి శ్వాస వరకు ఆ రంగానికి ఊపిరి పోసిన ధన్యజీవి ఆయన. ఈ నెల 26న ప్రగడ కోటయ్య 29వ వర్ధంతి సందర్భంగా అందిస్తున్న ప్రత్యేక కథనం. చేనేత రంగ అభివృద్ధి కోసం తన జీవితకాలం మొత్తం అహర్నిశలు శ్రమించిన చేనేత రంగ ప్రియతమ నాయకుడు



ప్రగడ కోటయ్య. 1915 జులై 26న నిడుబ్రోలులో ప్రగడ కోటయ్య జన్మించారు. చేనేత రంగం అభివృద్ధికి సహకార సంఘాల విధానం అవసరమనే అభిప్రాయాన్ని గట్టిగా నమ్మే వ్యక్తి ప్రగడ కోటయ్య. అవిభక్త మద్రాసు రాష్ట్రంలోనూ, ఆంధ్ర రాష్ట్రం లోనూ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఆ రంగానికి విశిష్టమైన సేవలు అందించారు. 1962–66 వరకు అఖిలభారత సహకార నూలు మిల్లుల అధ్యక్షులుగా ఢిల్లీలో తన గళాన్ని వినిపించారు. సహకార రంగంలో చీరాల నూలు మిల్లు ఏర్పాటుకు విశేషంగా కృషి సల్పారు. 1959 లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా దీనిని ఆవిష్కరింపజేశారు. చేనేత రంగ అభివృద్ధి కోసం అనేక సందర్భాల్లో ప్రభుత్వం సూత్రప్రాయంగా మాత్రమే అంగీకరిస్తూ వస్తుందని ప్రగడ కోటయ్య నిరంతరం ఆవేదన చెందేవారు. చేనేత పరిశ్రమ సంక్షోభంలో పడి కార్మికులు అల్లాడుతున్నారని అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో 75 రోజులు ప్రగడ కోటయ్య సత్యాగ్రహ ఉద్యమం నిర్వహించి జైలుశిక్ష అనుభవించారు.. మిల్లు వస్త్రాల తాకిడితో ఉనికి కోల్పోతున్న చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని పదేపదే చెబుతూ వచ్చారు ఆయన. రాజ్యసభ సభ్యునిగా చేనేత పరిశ్రమ పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారు ప్రగడ కోటయ్య. ఆ తర్వాత చేనేత రంగానికి అంతటి సేవలు మరెవరూ అందించ లేదంటే అతిశయోక్తి కాదు. అందుకే ప్రగడ కోటయ్య చేనేత రంగ ప్రియతమ నేత అయ్యారు. ఈ సందర్భంగా పొన్నూరు, నిడుబ్రోలు ప్రాంతాల్లో చేనేత ఉద్యమ సూర్యుడు ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## నేడు పుణ్యక్షేత్రమైన అరుణాచలం కు ప్రత్యేక బస్సు ఏర్పాటు

### ఆర్టీసీ డిపో డిఎం అజిత కుమారి

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు డిపో నుండి ఈ నెల 26 నుండి అరుణాచలానికి ప్రత్యేక బస్సు బయలుదేరుతుందని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ అజిత కుమారి శనివారం విలేకరులకు తెలిపారు. దర్శించు ప్రదేశాలు శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ (శ్రీపురం), అరుణాచలం, కంచి, విష్ణు కంచి, శివ కంచి వంటి పుణ్యక్షేత్రాలు భక్తులు,



యాత్రికులు దర్శించుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాను పోను టికెట్ ఛార్జ్ 2420 రూపాయలు ఉంటుం దని తెలిపారు. టికెట్ బుకింగ్ కొరకు ఈ క్రింది సెల్ నంబర్ల ను సంప్రదించా లని ఆమె తెలియజేశారు. 9000720816, 9581428948, 99593080 68, 9133799032. ఒకే గ్రామంలో బస్సులోని సీటింగ్ కు సరిపడా యాత్రికులు ,భక్తులు టికెట్లు బుక్ చేసుకున్న ఎడల ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## వెల్లంపల్లిని వైశ్య సమాజం ఎప్పుడో బహిష్కరించింది : జనసేన నేత నేరెళ్ల సురేష్

గుంటూరు, మేజర్ న్యూస్: ఆర్యవైశ్య కుల ద్రోహిగా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ చరిత్రలో నిలిచిపోయాడని, ఆర్యవైశ్యుల వనభోజనాలను అడ్డుకునే అధికారం వెల్లంపల్లికి ఎవరిచ్చారు?, వైసీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ఘోర అవమానాలు, పాము తాను పెట్టిన గుడ్లను తానే మింగినట్లు వెల్లంపల్లి తన సొంత సామాజిక వర్గం పైనే విషం చిమ్ముతున్నాడు, వాసవీ మాత పుత్రుల ఆగ్రహం ఎలా ఉంటుందో వైసీపీకి చూపిస్తాం అని గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. వాసవీ సేవా సమితి , ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన వనభోజనాలకు అనుమతి లేదంటూ పోలీసుల తో మంత్రి వెల్లంపల్లి అడ్డుకోవడం పై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం ఈ పరిసర ప్రాంతాల్లోనే ప్రభుత్వం నిర్వహించిన వనభోజనాలకు లేని అనుమతులు ఆర్యవైశ్యులు



జరుపుకునే వన సమారాధనలకు, పూజలకు ఎందుకంటూ ధ్వజమెత్తారు. సమాజానికి మంచి చేయటం, ఆపన్నులకు, అన్నార్తులకు సేవ చేయటం మినహా అపకారం అంటే ఏమిటో ఆర్య వైశ్యులకు తెలియదన్నారు. అటువంటి వైశ్య సమాజంపై వైసీపీ ప్రభుత్వం ఎందుకు కక్ష పూరితంగా వ్యవహరిస్తుందో అర్థం కావటం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ఘోర అవమానాలు ఎదురవుతున్నాయని మండిపడ్డారు. మంత్రి వెల్లంపల్లి ఎక్కడి నుంచి వచ్చాడో మరచిపోయాడంటూ దుయ్యబట్టారు. వనం విడిచిన కోతీ కులాన్ని మరిచిన మనిషి ఎందుకూ కొరగాడన్న విషయంవెల్లంపల్లి గ్రహిస్తే మంచిదని హితవు పలికారు. ఆర్యవైశ్య పితామహుడు మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్యను ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్నో అవమానాలకు గురిచేసిన విషయం అందరికీ తెలిసిందే న్నారు. చివరికి రోశయ్య పార్థీవదేహాన్ని కూడా చూడటానికి కూడా ఇష్టపడని ముఖ్యమంత్రి నైజాన్ని, వైసీపీ నేతల దాష్టీకాన్ని ఏ ఆర్యవైశ్యుడు మరచిపోరన్నారు. ఆర్యవైశ్యులపై భౌతిక దాడులకు సైతం వైసీపీ నేతలు పాల్పడటాన్ని ప్రతీ ఆర్యవైశ్య కుటుంబం గమనిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఆర్యవైశ్యుల ఆగ్రహం ఎలా ఉంటుందో వైసీపీకి రుచిచూపిస్తామని నేరేళ్ళ సురేష్ అన్నారు.

## అర్హులైన ఓటర్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలి

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలోని ఓటర్ల జాబితా నుండి కొన్ని బూతులలో ఉన్న ఓటర్లను ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఓటర్ల జాబితా నుండి తొలగించే విధంగా అధికార పార్టీ ఏజెంట్ ప్రవర్తిస్తున్నారని తక్షణమే విచారణ జరిపి అర్హులైన ఓటర్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని దుగ్గిరాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం దుగ్గిరాల రెవిన్యూ కార్యాలయంలో . ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. బూత్ నెంబర్ 253 నుండి వైసీపీ ఏజెంట్ 44 మంది ఓటర్లను అర్హులు కాదని అభ్యంతరం పెడుతున్నారని తెలిపారు. ఫారం ఏడు కింద ఒక్కరోజులోనే 23 మంది ఓటర్లను తొలగించమని కోరిన మీదట ,,విచారణ జరిపి న్యాయం చేయాలని దుగ్గిరాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థి దశే కీలకం - ఆర్ వి ఆర్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఉజ్వల భవిష్యత్తుకు విద్యార్థి దశే ఎంతో కీలకమని ఆర్ వి ఆర్ అండ్ జె సి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ సూచించారు. గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్ వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్, ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ నూతన విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ విద్యార్థులు, అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం కల్పించిన అన్ని రకాల సదుపాయాలను, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కొండబోలు కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్, ఆర్ అండ్ డి డైరెక్టర్ రవీంద్ర, ఏవో ఎన్.వి శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దండమూడి గ్రామ నాయకులపై హైదరాబాద్‌లో దాడి



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్: పనికోసం వెళ్లిన వారిని, పని చేయించుకుంటు రోజులు గడుస్తున్నా ఇంటికి పంపించ కుండా వెట్టి చాకిరి చేయించు కుంటున్న హైదరాబాద్‌లోని ఓ వ్యాపాది కథ వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే నియోజకవర్గంలోని దండమూడి, ఈపూరువారిపాలెం గ్రామాల పరిధిలోని యానాది కులానికి చెందిన కుటుంబాల వారు హైదరా బాద్ తుర్కపల్లిలోని బొగ్గు పట్టీల వ్యాపారస్థులు కూలి పనులకు పిలిపించుకు న్నారు. కుదుర్చుకున్న పని ఒప్పందం నాలుగు నెలలకే అయి పోయింది. అయినా వారిని, వారి స్వగ్రామాలకు పంపకుండా ఆ వ్యాపారి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని దండమూడి గ్రామంలోని బంధువులకు తెలియజేసారు. విషయం తెలుసుకునేందుకు వెళ్లిన ఆ గ్రామ నాయకులను వ్యాపారి తన బట్టీల్లో పనిచేసే ఆడవారితో నానా దుర్భాషలాదించి, కిరాయి రౌడీలచే హత్య ప్రయత్నం చేయించాడు. అదృష్టవశాత్తు ఆదారిలో వెళుతున్న పరమేశు, లింగాలు, అతని స్నేహితులు కొందరు ఈ సంఘటనను వీడియో తీశారు. ఆ వీడియోలను పోలీసు వారికి పంపడం జరిగింది. దండమూడి గ్రామ నాయకులను రామగిరి ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడారు. తుర్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన జరగగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు గ్రామస్థులు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా పగడాల లక్ష్మీనారాయణ



నూజెండ్ల మేజర్‌న్యూస్: బిజెపి మండల అధ్యక్షుడిగా పగడాల లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు. బిజెపి పలనాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా జనరల్ సెక్రెటరీ మేడం రమేష్ వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జి లెనిన్ కుమార్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా పగడాల లక్ష్మీనారాయణ మాట్లా డుతూ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుజాత, వినుకొండ నియోజకవర్గ కో కన్వీనర్ అప్పారావు, బిజెపి నాయకుడు అడ్వకేట్ చంద్రశేఖర్, ఈపూరు మండల అధ్యక్షుడు వేమ ఏడుకొండలు, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు పాలడుగు రాజు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కలవకుండా జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయం శంకుస్థాపనలో ఎమ్మెల్యే సతీమణి



పెదకూరపాడు మేజర్‌న్యూస్: క్రోసూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాల అభయ ఆంజనేయ స్వామి వారి నూతన దేవాలయం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంబూరు వసంతకుమారి మాట్లాడుతూ శ్రీబాల అభయ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,భక్తులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలోని పీఠిక, ప్రాథమిక విధులపై అవగాహన కల్పించాలి

### పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



నరసరావుపేట (మేజర్‌న్యూస్) ప్రతి పౌరుడు, విద్యార్థినీ విద్యార్థులకు రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక విధులపై అవగాహన కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి జిల్లాలో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, అందులో భాగంగా మిషన్ శోభకృత్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని నవంబర్ 26వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభించి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలలో రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక విధులపై బోర్డులను ఏర్పాటు చేయాలని మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అదే రోజున ఉదయం రాజ్యాంగ పీఠిక ప్రాథమిక విధులు బోర్డులు ఎదుట నిలబడి అధికారులు వాటిని చదివేలా చర్యలు చేపట్టాలని సూచించారు, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యేలా రాజ్యాంగ పీఠిక ప్రాథమిక విధుల గురించి విపులంగా వివరించి ప్రతిజ్ఞలు చేయించాలన్నారు. ప్రతిఒక్కరూ రాజ్యాంగ పీఠికలోని అంశాలను, ప్రాథమిక విధులను ఆకలింపు, అర్థం చేసుకొని తదనుగుణంగా నిబద్ధతో వాటిని పాటించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు, ఈ ప్రక్రియ జనవరి 26, 2024 పూర్తి చేసి,ఆ తరవాత నిరంతరం కొనసాగాలని కలెక్టర్ ఆదేశించారు.

## మైనింగ్‌లో భద్రత నియమాలు పాటించాలి

### గని భద్రత వారోత్సవాల ముగింపు సభలో ప్లాంట్ హెడ్ బిక్షారెడ్డి




దాచేపల్లి, మేజర్‌న్యూస్: మైనింగ్‌లో పని చేసేటప్పుడు అనేక భద్రత నియమాలు పాటించాలని ఆంధ్ర సిమెంట్స్ ప్లాంట్ హెడ్ పి బిక్షా రెడ్డి అన్నారు. దుర్గా సిమెంట్స్ వర్క్స్ లైవ్ స్టోన్ 38వ గనుల భద్రత ముగింపు వారోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రతి ఏడాది ఆంధ్ర సిమెంట్స్‌లో గనుల భద్రత వారోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు కార్మికులకు అనేక భద్రత నియమాలను వెల్లడించడం జరుగుతుందన్నారు. జీవితమనే కాలచక్రంలో మనిషి జీవన పరిణామం చాలా చిన్నదని ఎల్లప్పుడూ జాగ్రత్తగా మెలగాలని ఆయన సూచించారు. పనిచేసే సమయంలో ఏకార్మికుడైన తన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. భద్రత వారోత్సవాన్ని పురస్కరించుకొని దుర్గా పబ్లిక్ స్కూల్లో ఆటల పోటీలు నిర్వహించామన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా ప్రసాద్ నందీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, మైండ్స్ మేనేజర్ నరసింహులు, మనోజ్ కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సత్యసాయి, శంకరనారాయణరెడ్డి, శ్రీకాంత్, సంజయ్, రామకృష్ణ, సిఎస్ఓ కొండారెడ్డి, ఉద్యోగులు కార్మికులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 'విశ్వకర్మ కళ్యాణ యోజన పథకం కేంద్రానిదే'

వినుకొండ మేజర్‌న్యూస్: విశ్వకర్మ కళ్యాణ యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వానిది కాదు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకం అనిపల్నాడు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శ మేడం రమేష్ అన్నారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ గత నెల 17వ తారీఖున నరేంద్రమోడీ ఆయన జన్మదిన సందర్భంగా ప్రారంభించిన పథకమే విశ్వకర్మ కళ్యాణ యోజన అని ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 3500 కోట్లు కేటాయించిందని చెప్పారు. ఈ పథకం చేతివృత్తుల వారికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యంగా కుమ్మరి కుమ్మరి వడ్రంగి మంగలి టైలరింగ్ చెప్పుల తయారీదారులు పడవల తయారీదారులు చేనేత మగ్గం తదితర 18 రకాల లోన్లు వ్యాపారంలో వారు వృద్ధి చెందాలని పెట్టిన పథకం అని ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని ఇది కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిందని రమేష్ అన్నారు. దీనిని వినుకొండ నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో వైసీపీ వారు ఇది వైసిపి ప్రభుత్వం చేపడుతున్న పథకం అనిదండోరా వేయిస్తు అప్లికేషన్ పెట్టుకోవాలని తెలియజేస్తూ ఉన్నారని ఇదికరెక్ట్ కాదని అన్నారు. బీజేపీ నియోజక వర్గ ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ బాబు మాట్లాడుతూ విశ్వకర్మ కళ్యాణ యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇది కేంద్ర ప్రవేశపెట్టిన పథకం వైసిపి ప్రభుత్వం పెట్టిన పథకం కాదని అన్నారు. ఈ సమావేశంలో నూజెండ్ల బొల్లపల్లి మండలాలకు నూతన అధ్యక్షులుగా నియామక పత్రాలు చేశారు. నూజెండ్ల మండలానికి పగడాల లక్ష్మీనారాయణ బొ ల్లపల్లి మండలానికి పీ పాల లక్ష్మయ్య ను నియమించారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి కార్యదర్శి సుజాత మాట్లాడారు ఇంకా విలేకరుల సమావేశంలో నియోజకవర్గ బిజెపి కోకన్వీనర్ ఎం వి అప్పారావు, ఈపూరు మండల బిజెపి అధ్యక్షులు వేమా ఏడుకొండలు, బిజెపి నాయకుడు అడ్వకేట్ చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు పాలడుగు రాజు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కల్వకుంట జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలి: యరపతినేని



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్: పట్టణ టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధ్వర్యంలో పట్టణంలోని క్లస్టర్ ఇన్చార్జీలకు,యూనిట్ ఇన్చార్జీలకు, బూత్ కన్వీనర్లకు ఐటిడిపి కో-ఆర్డినేటర్లకు, నాయకులకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం పనితీరుపై, ఓటర్ వెరిఫికేషన్ పనితీరుపై సమీక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని 15 రోజుల్లో అన్ని బూతుల్లో 80% త్వరితగతిన పూర్తయ్యే విధంగా చెయ్యాలని,గ్యారెంటీ కార్డులను ప్రతి కుటుంబానికి అందజేసి,2024 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, ఒక్కో కుటుంబానికి ఎన్ని పథకాలు వర్తిస్తాయో అందరికీ అర్థమయ్యే విధంగా వివరించి,ప్రతీ కుటుంబానికి గ్యారెంటీ కార్డు ఇవ్వాలని,బూత్ కన్వీనర్లు కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించడానికి కీలకపాత్ర వహించాలని చెప్పి, క్లస్టర్ ఇంచార్జీలకు, యూనిట్ ఇన్చార్జీలకు, బూత్ కన్వీనర్లకు, నాయకులకు పలు సూచనలు చెయ్యడం జరిగింది. ఓటర్ వెరిఫికేషన్‌లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి కొత్త ఓట్ల నమోదులో గానీ, డిలీషన్స్‌లో గానీ జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా పార్టీ బలోపేతానికి వివిధ అంశాలపై చర్చించారు.

## గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా



నూజెండ్ల, మేజర్‌న్యూస్: వినుకొండ నియోజకవర్గంలోని నూజండ్ల మండలం తెల్లబాడు గ్రామం నందు గడప-గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ముప్పర ఉదయ శంకర్ ఎంపిక



పెదకూరపాడు మేజర్‌న్యూస్: మండలంలోని తమ్మవరం గ్రామానికి చెందిన ముప్పర ఉదయ్ శంకరును పెదకూరపాడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరిగిందని లింగాపురంలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా ముప్పెర ఉదయ శంకర్ మాట్లాడుతూ తన నియామకం పట్ల ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే రాహుల్ గాంధీకి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజుకి కృష్ణ అలవార్‌కి బీవీ శ్రీనివాస్‌కి రాష్ట్ర అధ్యక్షుడు లక్కరాజు రామారావుకి జిల్లా అధ్యక్షుడు గంటా గోపికి ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గంటా తిరుపతిరావు తిన్నలూరి గోపి కుంభ తిరుపతిరావు బొంత శివాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి - కోవెలమూడి, బోనబోయిన



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి పట్టిన శని జగన్‌రెడ్డి అని, ఆ శని నుంచి రాష్ట్రాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ప్రజలపై ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ), జనసేన పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం 24వ డివిజన్ లోని అంకమ్మ నగర్ లో డివిజన్ అధ్యక్షుడు శ్రీరామ్ రాజీవ్ ఆనంద్ నేతృత్వంలో "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులు సింహాద్రి కనకాచారి, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర , బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... మద్య నిషేదం చేస్తానని ప్రగల్భాలు పలికిన మాయల జగన్ రెడ్డిరాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చాడని విమర్శించా రు. మళ్లీ మద్యంధరలు పెంచి వైసీపీ సర్కారుకు మద్యం విక్రయాలే ఆదాయవనరులుగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఎడాపెడా అప్పులు వాడేసి సామాన్యులపై నెత్తిన భారంవేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత సైకో సీఎం జగన్‌రెడ్డికే దక్కుతుందని విమర్శిం చారు. అరాచకపాలనకు రోజులు దగ్గరపడ్డాయని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్‌ని జనం ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో టీడీపీ మేనిఫెస్టోకు, బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి విశేషస్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ఆనంద్, కోటేశ్వరావు ,షేక్ బాబు, నరసింహారావు,బుడే, సాల్మాన్ రాజు, గౌస్, చంద్ర, ప్రమీల,కారంగి అనిల్,అడకా శ్రీనివాస్ టిడిపి, జనసేన నేతలు సింహాద్రి కనకాచారి, జనసేన నేతలు అంజనాదేవి, పద్మావతీ, దుర్గా, బత్తుల భవానీ, దాసు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ యువగళం విజయవంతం కావాలని కోరుతూ డాక్టర్ నిమ్మల శేషయ్య ప్రత్యేక పూజలు



గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుంచి చేపట్టనున్న యువగళం పాద యాత్ర విజయవంతం కావాలని కోరుతూ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు,ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావడంతో మతి భ్రమించి వైసిపి ప్రభుత్వం వేధింపులకు గురిచేసిందన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి చేపట్టనున్న పాదయాత్ర తొలి విడత కంటే మరింత విజయవంతం కావడం తధ్యమని ఆయన దీమా వ్యక్తం చేశారు. లోకేష్ పాదయాత్రతో తూర్పుగోదావరి,విశాఖ జిల్లాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోవడం ఉద్యమన్నారు. లోకేష్ పాదయాత్రతో టీడీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం పెంపొందడం ఖాయమన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని కోరుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు. తొలిత యువగళం యాత్రకు మద్దతుగా గుజ్జనగుండ్లలోని తన కార్యాలయం నుండి పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వరకు డాక్టర్ శేషయ్య పాదయాత్ర నిర్వహించారు.

# భారీ వాహనాల డ్రైవర్లు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలి





గుంటూరు వైద్యం మేజర్ న్యూస్ : భారీ వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా రహదారి భద్రత నిబంధనలను పాటించాలి ఉప రవాణా కమిషనర్ ఎస్ డి కరీం హెచ్చరించారు హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ భాగంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరం లోని శ్రీ సాయి మారుతి హెవీ మోటర్ డ్రైవింగ్ స్కూల్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న హెవీ వాహనాల డ్రైవర్లకు ముగింపు కార్యక్రమంలో రవాణా శాఖ ద్వారా రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎం గోపాల్ మాట్లాడుతూ హెవీ వాహనాల డ్రైవర్లు చాలా అప్రమత్తంగా వాహనాలు నడపాలని అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండి రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించి వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను సురక్షరకంగా గమ్యస్థానాలకు చేర్చవలసిన పూర్తి బాధ్యత డ్రైవర్ల పై ఉందని తెలిపారు. అనంతరం శిక్షణ ముగించుకున్న డ్రైవర్ల చే రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఇన్చార్జి గోపాల్ మోటార్ వాహన తరికి అధికారులు మల్లేశ్వరి సౌజన్య పాల్గొన్నారు విద్యార్థుల ఆటోలు పై ప్రత్యేక తనిఖీలు గుంటూరు వైద్య మేజర్ న్యూస్ విద్యార్థులను తీసుకువెళ్లే ఆటోలపై ప్రత్యేకతనికి నిర్వహించిన రవాణా శాఖ స్కూలు విద్యార్థులను తీసుకువెళ్లే ఆటోలపై గుంటూరు రవాణా శాఖ అధికారులు శనివారం ప్రత్యేకత తనిఖీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ తనికెరలో భాగంగా పరిమితను మించి స్కూల్ పిల్లల్ని నడుపుతున్న 12 ఆటో లు రెండు స్కూల్ బస్సులపై కేసులు నమోదు చేశారు.

# బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి

## పుస్తకాన్ని ఆవిష్కరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో 'బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర,బుద్దా వెంకన్న,డా??చదలవాడ అరవింద బాబు ఇతర టీడీపీ నేతలు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ,టీడీపీ హయాంలో బీసీల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. జిల్లాల్లో బీసీ భవన్ లు నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులోనూ టీడీపీ బీసీలకు ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పదవుల్లో బీసీలు ఉన్నప్పటికీ ఒక సామాజిక వర్గానిదే అసలైన అధికారం అని అచ్చెన్నాయుడు విమర్శించారు. కోర్టు వద్దని చెప్పినా కూడా వినకుండా సలహాదారులను నియమిస్తున్నారని ఆరోపించారు. సలహాదారుల్లో బీసీలు ఎంత మంది ఉన్నారు? అని ప్రశ్నించారు. సలహాదారులుగా బీసీలు పనికిరారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం పట్ల బీసీలు భ్రమలు వీడాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# విద్యార్థుల జీవితం తల్లిదండ్రుల చేతుల్లోనే

**ఆటో డ్రైవర్ల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఆరా తీయాలి**

**తెనాలి ప్రాంతీయ రవణాశాఖాధికారి ప్రసాద్**



తెనాలిక్రైమ్,మేజర్ న్యూస్: పాఠశాలలకు పంపే విద్యార్థుల తల్లిదండ్రులు ఆటో డ్రైవర్ల ప్రవర్తన ఏమాదిరో తెలుసుకుని పాఠశాలలకు పంపాలని తెనాలి ప్రాంతీయ రవాణాశాఖాధికారి కె.ప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదం దృష్ట్యా శనివారం తెనాలిలో రవాణశాఖాదికారులు వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ప్రాంతయ రవణాశాఖాధికారి కె.ప్రసాద్ మాట్లాడుతూ ఆటోలో నలుగురికి మాత్రమే అవకాశమని, చిన్న పిల్లలకి అయితే ఆరుగురుకి అవకాశం ఉంటుందన్నారు. అలా కాకుండా ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు నమోదు చేసు సీజ్ చేస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా ఆటో డ్రైవర్ల ప్రవర్తన తెలుసుకుని ఎక్కించాలని మీ పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఆటో డ్రైవర్లకు ఫిట్ నెస్,లైసెన్స్ తదితర పత్రాలు ఉండాలని లేదంటే కఠిన చార్యలుంటాయన్నారు. ఈ తనిఖీలు రోజు జరుగుతాయని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలన్నారు. ఇన్స్పెక్టర్ తోట రాఘవరావు మాట్లాడుతూ 12 ఏళ్ల లోపు విద్యార్థులను ఆరుగురుని ఎక్కించాలని తల్లిదండ్రులు కూడా డ్రైవర్ల గుణగణాలు చూడాలన్నారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ మధుసూధనరావు,ట్రాఫిక్ ఎస్ఐ శివరామయ్య ఉన్నారు.

# ప్రతి ఇంటికి బాబు భరోసా : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో పాత 14 డివిజన్ కొత్త 13 వ డివిజన్ గంటలమ్మా చెట్టు, చౌత్ర సెంటర్, చలమయ్య కాలేజ్ సెంటర్, వంగ వారి వీధి, కసుమూరి వారి వీధి, ప్రాంతాల్లో ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను స్థానిక టిడిపి నాయకులు జనసేన నాయకులుతో కలిసి ప్రజలకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక సామాన్య మధ్యతరగతి కుటుంబాలు అన్ని ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నాయని ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఇక భరించలేము అనే విధంగా ఈ ప్రభుత్వం దోపిడీ చేస్తుందని ముఖ్యంగా పేద ప్రజలపై అధిక భారాలు మోపుతుందని రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందని యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిందని, పరిశ్రమలు వచ్చే పరిస్థితులు లేవని , ప్రజలు ముక్తకంఠంగా ఈ ప్రభుత్వం ని వద్దనుకుంటున్నారని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలన కోరుకుంటున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రతి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేదలు లేని రాష్ట్రంగా తీర్చడమే లక్ష్యంగా నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నారని ఆ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి వార్డులో ప్రతి గడపకు చేరవేస్తామని రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఈ కార్యక్రమంలో తాడిబోయిన చిన్నబుజ్జి, షైక్ ఖరీముల్లా, చల్లా ఆంజనేయ ప్రసాద్, %ఒ౧% రఫీ, కొత్తూరు వెంకట్, విజయ్, మీరా, మహమ్మదా, బాజీ, లక్ష్మణ,మాలకొండయ్య, నరేంద్ర,హఫీజ్, చల్లా చంద్రం, సుఫియా, కార్పొరేటర్లు సమత, అశోక్, మరియు శ్రీను నాయక్, చిరంజీవి మరియు జనసేన నాయకులు : పసుపులేటి నరేష్, కొలసాని శివానాగేశ్వరావు, శివప్రసాద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీకి గంగినేని ధన్యవాదాలు



వినుకొండ మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ సభ్యులకు వినుకొండ గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవరావు ధన్యవాదాలు తెలిపారు. వినుకొండ పాత శివాలయంలో స్వామి మాలలు ధరించిన స్వాములకు అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో సద్ది వితరణ కార్యక్రమం 18వ రోజుకు చేరుకుంది. 18వ రోజు సద్ది వితరణ గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవరావు ఏర్పాటుచేసారు.

అనంతరం రాఘవరావు, రమణమ్మ దంపతులు, తమ కుటుంబ సభ్యులతో కలసి సద్ది వితరణ చేశారు. ఇందులో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్‌ఖాన్‌కు ఆహ్వానించి సద్ది వితరణ చేయించారు. అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ సభ్యులకు రాఘవ రావు దంపతులను దుశ్శాలతో మెమెంటోతో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలుపుతూ తనకు అవకాశం కల్పించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాఘవ సేవలను ఆయూబ్ ఖాన్ ప్రశంసించారు.

# కావూరు వద్ద రోడ్డు ప్రమాదం



చిలకలూరిపేట రూరల్,మేజర్‌న్యూస్: మండలంలోని కావూరు సమీపాన శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాదు నుండి చిలకలూరిపేట వైపు వస్తున్నకారు ఎదురుగా వస్తున్న మరో కారుని తప్పించబోయి రోడ్డుప్రక్కనున్న పొలాల్లోకి దూసుకుపోయింది. ఎదురుగా ఉన్న కరెంటు స్తంభాన్ని బలంగా ఢీకొనటంతో కారు నుజ్జునుజ్జయింది. కరెంట్ పోలు విరిగిపోయి కారు మీద పడింది. కరెంట్ తీగలు తెగి కింద పడిపోవటంతో ప్రాణనష్టం తప్పింది. కారులో ఎవరికి ప్రమాదం జరగలేదు.అప్రమత్తమైన స్థానికులు, వాహన దారులు వారిని రక్షించి కారులో నుంచి బయటకు తీశారు.

# వివాహ వేడుకలో మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పసుమర్రు గ్రామంలో వైసిపి నాయకులు నిమ్మల దేవేంద్రరావు కుమారుడి వివాహం పట్టణములోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో జరుగు తున్న సందర్భంగా, శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరయ్యారు. నూతన వధూవరులు డాక్టర్ సాయి శ్రీహర్ష వినీలా దంపతులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# సామాజిక వృద్ధాప్య, వితంతు ఒంటరి మహిళల పెన్షన్‌ను పెంచాలి

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్



వినుకొండ మేజర్‌న్యూస్: మన రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కళాకారులు పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న 2750 రు.ల పెన్షన్ ను 6000 రు.లు గా పెంచి ఇవ్వాలని, వికలాంగులకు 7000 రూపాయలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు వినుకొండ పట్టణంలోని 30 వ వార్డులో సిపిఐ, పెన్షన్ దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ లో పెన్షన్ పొందుతున్న వారి వద్దకు గడపగడపకు వెళ్లి వారిచే పెన్షన్లు 6000 రు.లు పెంచాలని జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన విధానాల వలన నేడు దేశంలో విపరీతంగా పెరిగిన అధిక ధరల భారం, పన్నుల భారం అనేక రకాల పెనుబారాలు పెరిగిపోయిన నేపథ్యంలో ప్రభుత్వాలు ఇస్తున్న పెన్షన్లు పెన్షన్ దారులైన భార్య భర్త జీవించుటకు ఏమాత్రం సరిపోవడం లేదని వృద్ధాప్యం పై పడుతున్నందున అనారోగ్య కారణాలతో అనేక వృద్ధాప్య కుటుంబాలు అనేక రకాల దీర్ఘకాలిక జబ్బులకు మందులు కొనలేకపోతున్నారని పెరిగిన ధరవరల ఫలితంగా వారి కుటుంబాలు గడవడం చాలా కష్టతరంగా మారిందని వృద్ధులు ఏ పని చేసుకుని జీవించలేక వస్తున్న పెన్షన్ చాలక చాలా బాధలు పడుతున్నారని మన పక్క రాష్ట్రమైన తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలు జరుగుతున్నందున 4000 రూపాయలు 5000 రూపాయలు పెన్షన్ పెంచుతామని ఒకపక్క ప్రకటిస్తున్నారని కావున మన రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే పెన్షన్ పెంచాలని ఈనాడు కనీసం ఒక కుటుంబం వృద్ధులైన భార్య భర్త జీవించుటకు ఒక మనిషికి 6000 రూపాయలు కావాలని వృద్ధులైన భార్యా భర్త ఇద్దరికీ కూడా పెన్షన్ ఇవ్వాలని అప్పుడే వారికి కనీస జీవనానికి వీలుపడుతుందని ఆయన అన్నారు. అంతేకాక వృద్ధులు అకాల మరణాలు చెందిన తీవ్ర అనారోగ్య బాధతో అల్లాడిపోతున్న పెద్ద ఆసుపత్రులలో చూపించుకొనలేక డబ్బులు చాలక అవస్థలు పడుతున్నారని కావున 60 సంవత్సరాలు దాటిన పెన్షన్ దారులైన వృద్ధులకు ఆరోగ్య జీవిత బీమా రాష్ట్ర ప్రభుత్వమే కల్పించి ఆ డబ్బు ప్రభుత్వమే కట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పెన్షన్‌దారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వినుకొండ నియోజకవర్గ కమిటీ ఈరోజు నిర్వహించిన ఈ సంతకాల సేకరణ పట్టణం మరియు పరిసర గ్రామాలన్నీ కూడా ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరిస్తారని వాటన్నిటినీ ప్రభుత్వానికి నివేదించి పోరాట కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేసి వృద్ధులు వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు పెంచే విధంగా, మరియు వారికి ఆరోగ్య భీమా పథకం ఏర్పాటు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు,ఎ.పి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఐ ఎంఎల్ నాయకులు సీతయ్య, భాస్కరు,సిపిఐ నాయకులు ఎ.పవన్ కుమార్, సోడాల సాంబయ్య, కే మల్లికార్జునరావు, ఎ. లక్ష్మీదేవి, ఉదయలక్ష్మి, కళావతి, దానమ్మ, హనుమాయ, మహేబీ తదితరులు పాల్గొన్నారు.

# “బాబు షూరిటీ - భవిష్యత్తు” గ్యారెంటీ



వినుకొండ మేజర్ న్యూస్:- “బాబు షూరిటీ - భవిష్యత్తు” గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు శనివారం 20వ వార్డులో ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జి యువ నాయకుడు ఎస్.కె జానీ మాట్లాడుతూ త్వరలో తెలుగుదేశం మరియు జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం రాబోతుందని, ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మరో నాలుగు నెలల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి, తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. సామాన్యులు బతికే పరిస్థితి ఎప్పుడో పోయిందని, నెలఅంతా కష్టపడి సంపాదించినా పెరిగిన ధరలతో ఇల్లు గడవడం కూడా కష్టమై పోయిందని అన్నారు. ఇల్లు గడవాలంటే అప్పులు అప్పులపై అప్పులు చేస్తూ బతుకు భారంగా మారి పోయిందని అన్నారు. మధ్యతరగతి ప్రజలకు, పేద ప్రజలకు ఉపయోగపడే అన్నా క్యాంటీన్లు, చంద్రన్న తోఫా, షాది తోఫా, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, ఎస్సీ ఎస్టీ, బీసీ సబ్సిడీ రుణాలు, ప్రభుత్వ హౌసింగ్ లోన్లు, వాహన మిత్ర, నిరుద్యోగ భృతి, దేశ విదేశాల్లో చదువుకునే బిడ్డలకు అందించే ఫీజు రీ ఇంబర్ మెంట్స్ వంటి అనేకమైన పథకాలు ఈ వైసీపీ ప్రభుత్వం ఎత్తివేసింది అని అన్నారు. తిరిగి తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీలను గెలిపించుకుంటే నే అందరూ సంతోషంగా ఉండగలరని అన్నారు. కార్యక్రమంలో 20 వార్డ్ ప్రెసిడెంట్ ముప్పూరి రాములు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ముప్పూరి చౌడమ్మ, వడ్లమూడి లచ్చుమ్మ, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ఇస్త్రీ పెట్టెల పంపిణీ :మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) ట్రస్ట్ తరుపున రజకులకు 100 ఇస్త్రీ పెట్టెలను శనివారం శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్అందజేసారు. ఈకార్యక్రమంలో శాసన మండలి సభ్యులు గుంటూరు కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రజకులకు అన్ని విధాల అండగా నిల్చరని చెప్పారు ప్రతి సంవత్సరం ఇస్త్రీ బండ్లు పెట్టుకునే వారికి పదివేల రూపాయలు ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రజకుల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్, దేవినేని అవినాష్ రజక కార్పొరేషన్ చైర్మన్ రంగన్న , డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా , పలు డివిజన్ల కార్పొరేటర్లు తో పాటు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కార్మికుడు బలవన్మరణం



నాదెండ్ల, మేజర్‌న్యూస్: అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి బలవన్మరణం పొందిన సంఘటన మండలంలోని గణపవరంలోని ఓ ప్రవేటు ప్రతిమిల్లులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 36 ఏళ్ళు వాఉన్న మోటమర్రి శ్రీను కొంతకాలంగా శివస్వాతి స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్నాడు. అప్పుల బాధ, కుటుంబ కలహాల నేపథ్యంలో మిల్లులోని నివాసగృహాలలోని తనగృహంలో శుక్రవారం సాయంత్రం ఉరి వేసుకుని మృతి చెందాడు. నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం



ఈపూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఇనిమెళ్ల ఇనిమెళ్ళ గ్రామం నందు నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని నూతనంగా నియమించబడిన మాచర్ల అక్కమ్మను సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమాల ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు పార్టీకి చేదోడువాదుడుగా ఉంటూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.